ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అమరావతి
గుంటూరు

గురువారం 31 ఆగస్టు 2017 | 20 | 1, 2 ★



రాష్ట్రానికి పేరు తెస్తా

- ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతి సురేఖ
- గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం

జ్యోతి సురేఖకు స్వాగతం పలుకుతున్న ఎంపీ గోకరాజు గంగరాజు, మేయర్ శ్రీధర్

8,15




ఉపకార వేతనాలు అందిస్తున్న డీజీపీ సాంబశివరావు, తులసి రామచంద్రప్రభు

విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలి

- డీజీపీ నండూరి

16

ముస్లిం వాడలకు మహర్దశ



పురపాలక సంఘాల్లో ముస్లిం మైనార్టీలు నివసించే ప్రాంతాలకు మహర్దశ పట్టనుంది. ఈ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. నంద్యాలలో చేపట్టిన అభివృద్ధి పనుల తరహాలో జిల్లాలోని అన్ని పట్టణాల్లో ప్రగతి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముస్లిం మైనార్టీలు నివసించే ప్రాంతాలలో తొలి దశలో గర్భిణులు, చిన్నారుల కోసం అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించనున్నారు.



- పట్టణాల్లోని మైనార్టీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక
- తొలి దశలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం
- భవనాల నిర్మాణానికి రూ.16 కోట్ల అంచనాలు
- పురపాలక సంఘాల నుంచి ప్రభుత్వానికి వ్యయ నివేదికలు

6

చలో సింగపూర్



- అంతర్జాతీయ సర్వీసులకు తొలి అడుగు
- స్కూట్ ఎయిర్‌వేస్ ఆసక్తి
- సీఎంవో కార్యాలయానికి ప్రతిపాదన
- ఎయిర్‌పోర్టు అధికారులతో త్వరలో సమావేశం
- అరబ్ ఎమిరేట్స్‌కు విమాన సర్వీసు

7

ఏదీ చేయూత?



10,11

- జీవో సరే... అమలుపై చిత్తశుద్ధి ఏదీ?
- కిడ్నీ వ్యాధిగ్రస్తుల పెన్షన్‌పై నేటికీ అందని మార్గదర్శకాలు
- చంద్రన్న బీమా యోజన పోర్టల్‌లో కనబడని సమాచారం
- సీఎం హామీతో జీవో వచ్చినా అమలులో జాప్యం

జడ్పీ చైర్‌పర్సన్ జోక్యం



పరీక్షా భవన్‌లో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు, సంఘాల నేతలు

- ఉపాధ్యాయ పదోన్నతుల ప్యానల్ లిస్టులో పేరు చేర్చాలని ఒత్తిడి
- నిరాకరించిన అధికారులు, సంఘాలు
- జడ్పీలో కౌన్సెలింగ్ నిర్వహించవద్దంటూ హుకుం
- పరీక్షా భవన్‌కు మారిన కౌన్సెలింగ్
- డీఈవో పూల్ ఉపాధ్యాయులకు పోస్టింగ్స్
- స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు బ్రేక్
- నేడు జడ్పీలోనే ఎస్‌ఏలకు కౌన్సెలింగ్ : కలెక్టర్ శశిధర్ ఆదేశం

9

నేడు కేఎల్‌యూకు సీఎం చంద్రబాబు రాక

8

జిల్లాలో రూ. 90.2 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

వ్యవసాయ శాఖ జేడీ కృపాదాస్



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : జిల్లాలో భారీ వర్షాలు, తెగుళ్ల వలన నష్టపోయిన రైతులకు రూ. 90.2 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ప్రభుత్వం విడుదల చేసింది. 2016 సెప్టెంబర్‌లో 35 మండలాల్లో అధిక వర్షాలకు పత్తి, వరి, కంది, తదితర పంటలు సాగు చేసిన 48,921 మంది సన్న, చిన్నకారు రైతులు రూ. 43.43 కోట్లు నష్టపోయారు. 2017 ఫిబ్రవరిలో అపరాలు సాగు చేస్తూ తలమాడు తెగులు (బడ్ నెక్రోసెస్ వైరస్) వలన 65,893 మంది సన్న చిన్నకారు ఇతర రైతులు రూ. 46.77 కోట్లు నష్టపోయారు. మొత్తం రూ. 90.2 కోట్లు ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా విడుదల చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో భారీ వర్షాలకు అపరాలు సాగు చేస్తూ 33 శాతం కంటే ఎక్కువ నష్టపోయిన రైతుల క్షేత్రాలను సందర్శించి వెబ్‌ల్యాండ్ ఆధారంగా అర్హత కలిగిన రైతులను గుర్తించి ఆన్‌లైన్ జాబితాలు, గ్రామ, మండల స్థాయి టీమ్స్ తయారు చేశారు. సన్న, చిన్నకారు రైతులకు ఒక హెక్టారు వరకు, ఇతర రైతులకు రెండు హెక్టార్ల వరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు జరగకుండా ఉండేందుకు రైతుల ఆధార్ కార్డు లింక్‌తో బ్యాంక్ ఖాతాలకు డబ్బును జమ చేస్తున్నారు. జిల్లాలో ఇన్‌పుట్ సబ్సిడీపై అనుమానాలు ఉంటే రైతులు 8886614109కు ఫోన్ చేసి తెలుసుకోవాలి.



పాటకు అందం

సంగీతం చెవులకే కాదు.. కనులకీ ఇంపుగా ఉండాలనుకునే రోజులు వచ్చేశాయి. ఒకప్పుడు స్పీకర్లు అంటే మ్యూజిక్ సిస్టమ్‌కు అనుసంధానించేవి మాత్రమే. ఇప్పుడు కంప్యూటర్‌కు, టీవీలకీ తగిలించేస్తున్నాం. తాజాగా మార్కెట్‌లోకి వస్తున్న స్పీకర్లకు సెల్‌ఫోన్‌ను సైతం అనుసంధానించి, సంగీతం వినే సౌకర్యమూ ఉంటోంది. నాణ్యమైన సౌండ్ ఇస్తున్నాయో లేదో చూసి సరిపెట్టుకోవడం లేదు. పనితీరు ఎంత బాగున్నా చూపులకీ ఇంపుగా ఉండాలంటోంది నవతరం. అందుకే స్పీకర్లు రూపు మార్చుకున్నాయి. యువత ఆలో చనలకు అనుగుణంగా రకరకాల రూపాల్లో వింటేజ్ డిజైనర్ స్పీకర్లు ప్రస్తుతం నగర మార్కెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. వాటి రూపాలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు.

● సంగీతహోరు.. వీనుల విందు.. కంటికి ఇంపు..
● పాటల్ని కొత్తగా ఆస్వాదిస్తున్న నవతరం ● సౌండ్ బాక్స్ వైవిధ్య భరితం ● కుర్రకారు మనసు కొల్లగొట్టేస్తున్న డిజైనర్ స్పీకర్లు

◆ కెపాసిటీ ఒకటే సరిపోదు

సాధారణంగా ఇంట్లో ఉండే స్థలాన్ని అనుసరించి స్పీకర్లను ఎంపిక చేసుకుంటాం. కాస్త విశాలమైన గది ఉంటే ఫ్లోర్ స్టాండింగ్ స్పీకర్లు... చిన్న గదే అయితే టేబుల్ మీదకు బుక్ షెల్ఫ్ స్పీకర్లు... గోడలకు తగిలించేద్దాం అంటే ఇన్‌వాల్ స్పీకర్లు ఇలా చాలా రకాలు ఉన్నాయి. ఒకప్పుడు స్పీకర్ల కెపాసిటీ ఎంత ఉంటే అంత గొప్ప. కానీ ప్రస్తుతం తయారీ దారుల దృష్టి డిజైనింగ్‌పై పడింది. స్పీకర్‌ను ఎంత అందంగా ఎంత కొత్తగా తయారు చేస్తే అంత సులువుగా మార్కెట్ చేసుకోవచ్చన్న ఫిలాసఫీ వారిది. దానికి తగ్గట్లే కుర్రకారు సైతం వాటి డిజైన్లకు ఫిదా అయిపోతున్నారు.

◆ విభిన్న రూపాల్లో..

ప్రస్తుతం స్పీకర్లు ఫలానా రూపంలోనే ఉంటాయని చెప్పడం కష్టం. పెద్దపెద్ద భవనాలు, చిన్నచిన్న నివాసాలు, జంతువులు, వాహనాలు, క్రికెట్ బ్యాట్‌లు, రూబిక్ క్యూబ్‌లు, పుస్తకాలు, చెప్పులు... ఇలా ఏరకంగానైనా ఉండొచ్చు. అయితే వాటిలో రూబిక్ క్యూబ్ రూపంలో ఉన్న స్పీకర్లను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. దానిపై వివిధ రంగుల క్యూబ్‌లు ఉండటమే ప్రధాన ఆకర్షణ. ఇల్లు ఆకారంలో ఉండేవి... చెప్పుల రూపంలో ఉండేవి, పాత తరం టెలీఫోన్, రేడియో రూపంలో ఉండేవి... హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. పువ్వులు, జంతువులు, పక్షులు, మంచాలు, దిండ్లు వంటి మోడల్స్‌లోనూ స్పీకర్లు దొరుకుతున్నాయి.

◆ నృత్యాలూ చేస్తాయి..

స్పీకర్లు వివిధ రూపాల్లో ఉండటమే అందం అనుకుంటే వాటికి మరికొన్ని అదనపు హంగులు సమకూర్చుతున్నారు. డాన్సింగ్ స్పీకర్లు, ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయి. అలాంటిదే డాన్సింగ్ క్యాట్. పిల్లి బొమ్మలో స్పీకర్ ఉంటుంది. దానికి వైరు ద్వారా సెల్‌ఫోన్ అనుసంధానించి ఫోన్లో మ్యూజిక్ ప్లే చేస్తే పిల్లి పాడుతూ ఆడటం మొదలుపెడుతుంది. అదే తరహాలో డాన్సింగ్ డాగ్, డాన్సింగ్ పిగ్, డాన్సింగ్ టెడ్డీ, డాన్సింగ్ ర్యాబిట్ వంటివి చాలానే ఉన్నాయి. ఇంకా కొన్ని పక్షులు, పాములు కూడా డాన్స్ చేస్తున్నాయి. ఇదే విభాగంలో పాటలు పాడుతుంటే డాన్స్ చేసే లైట్లు వస్తున్నాయి. స్పీకర్లకే కొన్ని విద్యుద్దీపాలు ఉంటాయి. పాటలకి అనుగుణంగా ఇవి నాట్యాలు చేస్తాయి. మొత్తమ్మీద ప్రస్తుతం స్పీకర్ అన్న కాన్సెప్టే పూర్తిగా మారిపోయింది. పాడే పరికరం ఎంత అందంగా ఉంది అన్నది ముఖ్యం. ఇప్పటి స్పీకర్లు చెవులకి జలపాత హోరును వినిపించడమే కాదు కనువిందు చేస్తున్నాయి. **- గుంటూరు**









దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : సెప్టెంబర్ 10 నుంచి నవంబర్ 30 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 30 తేదీలకు గురువారం జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబర్ 30 నుంచి డిసెంబర్ 26 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



గతి లేక దూరమై... దరి చేరడమే గగనమై...

● బిడ్డలను వదిలి వెళ్లిన తల్లులు
జీజీహెచ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న వైనం
● బిడ్డలను తిరిగి ఇచ్చేందుకు పలు నిబంధనలు

గుంటూరు(సంగడిగుంట): నవమాసాలు మోసి కన్న బిడ్డకు దూరం కావాలని ఏ తల్లీ అనుకోదు. కానీ... పోషించే స్థోమత లేకపోవడం, అనారోగ్యం, భాగస్వామి లేకపోవడం... వంటి గత్యంతరం లేని పరిస్థితుల్లో కొందరు మహిళలు గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో ప్రసవానంతరం బిడ్డలను వదిలి వెళ్లిపోతున్నారు. నెలల పిల్లలను వదిలి వెళ్లిన ఉదంతాలూ ఉన్నాయి. అలా వెళ్లిపోయిన తర్వాత కన్న బంధాన్ని తెంచుకోలేక కొందరు, పోలీసుల ఒత్తిడితో మరికొందరు తమ బిడ్డలకోసం ఆస్పత్రికి తిరిగి వస్తున్నారు. కన్నబిడ్డలను అక్కున చేర్చుకోవడానికి వస్తున్న అలాంటి తల్లులకు సవాలక్ష నిబంధనలు అడ్డుగా మారుతున్నాయి. దీంతో వారు ఆస్పత్రి చుట్టూ ప్రదక్షిణలు చేయకతప్పడం లేదు.

ఇటీవల 105వ వార్డు వద్ద కారు కింద వదిలి వెళ్లిన పిల్లను తీసుకునేందుకు వచ్చిన తల్లిదండ్రులు 40 రోజులు తిరిగితే గానీ నిబంధనలు పూర్తయి బిడ్డ దక్కలేదు. తాజాగా రేపల్లె సమీపంలోని కారుమూరుకు చెందిన శ్రావణి దంపతులు, తెనాలి గంగానమ్మ పేటకు చెందిన జాఫర్ దంపతులదీ ఇదే గాథ. వీరిద్దరూ ఈ నెల 18న ఆసుపత్రిలో పిల్లలను వదిలి వెళ్లిపోయారు. పోషించే స్థోమత లేదని ఒకరు, తనకు బోదకాలు... భర్త పట్టించుకోడు... ఇక్కడ వదిలితే ఎవరైనా తమ కుమార్తెను పెంచుకుంటారనే ఆశతో మరొకరు పేగు బంధాన్ని కూడా తెంచుకు వెళ్లారు.

ఆదర్శవంతంగా పోలీసులు...

ఇలా వదిలి వెళ్లిన పిల్లల తల్లులను గాలించడంలో పోలీసులు ఆదర్శవంతంగా వ్యవహరిస్తున్నారు. రేపల్లె ఎస్‌ఐ రవీంద్రా రెడ్డి కారుమూరుకు చెందిన శ్రావణి వద్దకు వెళ్లి ఆమె సమస్యను విని పరిష్కరించి దంపతులిద్దర్నీ జీజీహెచ్‌కు తీసుకువచ్చారు. తెనాలి డీఎస్పీ రమణ మూర్తి సమాచారం తెలుసుకున్న గంటల వ్యవధిలోనే జాఫర్ దంపతులను జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. ఆ తల్లులిద్దరూ తమ బిడ్డలను ఇప్పించాలని ప్రాధేయపడ్డారు. కానీ జీజీహెచ్ అధికారులు నిబంధనలను ముందుంచారు. చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వెళ్లాలనీ, ఆ అసోసియేషన్‌కు తాము బిడ్డలను అప్పగించిన తరువాత తీసుకోవాలనీ చెప్తున్నారు. అయితే బిడ్డలను ఎప్పుడు అప్పగించేదీ చెప్పలేమంటున్నారు. బిడ్డ పూర్తిగా ఆరోగ్యం పుంజుకున్నాకే అప్పగిస్తామని సెలవివ్వడంతో ఆ దంపతుల్లో తీవ్ర నిరాశ చోటు చేసుకుంది.


బిడ్డ కోసం జీజీహెచ్‌కు వచ్చిన జాఫర్ దంపతులు

చైల్డ్ వెల్ఫేర్‌కు అప్పగింత..

అయితే ఇక్కడ జీజీహెచ్ అధికారులను తప్పు పట్టలేం. కారణం... వారు కొన్ని రోజుల క్రితం వరకు వదిలి వెళ్లిన బిడ్డలు తమ వద్దకు వస్తే అదే సమయంలో తల్లిదండ్రులు కూడా వస్తే ఆధారాలు తీసుకుని ఇచ్చేశారు. ఆ సమయంలో పోలీస్ శాఖ అభ్యంతరాలు తెలిపింది. దీనితో ఆ తలనొప్పి తమకెందుకని అలాంటి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అప్పగిస్తున్నారు. అప్పడలా ఉంటే ఇప్పుడు తాము ఎంతో కష్టపడి, తల్లిదండ్రులను గుర్తించి తీసుకొస్తే ఈ నిబంధనలు ఏమిటని పోలీసులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జీజీహెచ్ వరకు బిడ్డలను తల్లులకు అప్పగించే ప్రక్రియలో నిబంధనలు సరళతరం చేస్తే తల్లులను బిడ్డ ఎడబాటు నుంచి తప్పించిన వారే కాకుండా జీజీహెచ్‌పై భారం కూడా తగ్గించిన వారవుతారు.

అనాథ బాలలపై ప్రత్యేక శ్రద్ధ

ప్రభుత్వాసుపత్రి ఎన్‌ఐసీయూ, పిల్లల వార్డు వద్ద విచిత్ర పరిస్థితి ఉంటుంది. సాధారణంగా తల్లులు వదిలేసిన పిల్లలను ఎవరూ పట్టించుకోరనుకుంటారు. కానీ పరిస్థితి భిన్నం. ఇక్కడ తల్లిదండ్రులు దగ్గర ఉన్న పిల్లల కన్నా వదిలి వెళ్లిన వారి పిల్లలనే సిబ్బంది ఎంతో అపురూపంగా చూసుకుంటారు. నెలల తరబడి తమ సొంత బిడ్డల్లా సాకుతారు. తమ డ్యూటీ కాకపోయినా పిల్లలకు సేవ చేసేందుకు వస్తున్న సిబ్బంది కూడా ఇక్కడ ఉన్నారు. పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తీసుకెళ్తుంటే సొంత బిడ్డలను తీసుకెళ్తున్న వారి కన్నా ఎక్కువగా బాధపడుతుంటారు.

దోపిడీ దొంగల ముఠా అరెస్టు

● నల్లపాడు కేసును ఛేదించిన పోలీసులు ● వివరాలు వెల్లడించిన అర్బన్ ఎస్పీ

గుంటూరు: ముగ్గురు ముఠాగా ఏర్పడి దొంగతనానికి పాల్పడ్డారు. రాత్రి వేళ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని అటకాయించారు. అతని వద్ద సెల్, ఏటీఎం కార్డులను లాక్కున్నారు. ఆపై నగదునూ డ్రా చేసుకున్నారు. సెల్ ఐఎంఈఐ ఆధారంగా కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. చివరికి దొంగలు కటకటాల పాలయ్యారు. బుధవారం పోలీసు కార్యాలయంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎస్పీ విజయరావు కేసు వివరాలను వెల్లడించారు.

ఈ నెల 14న రాత్రి 9 గంటల సమయంలో వెంగళాయపాలెం పరిధిలోని లక్ష్మీనరసింహపురానికి చెందిన రాయుడు వెంకట సుబ్బారావు పట్టాభిపురంలో ఉంటున్న తన కుమారుడు రవి వద్దకు వెళ్ళి, తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. నల్లపాడు సమీపంలోని ఎకో పార్కు వద్దకు చేరగా ఫోన్ కాల్ రాగా వాహనం ఆపి మాట్లాడుతున్నాడు. తురకపాలెం రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయనగర్ 2వ లైనుకు చెందిన అంగలకుర్తి పుల్లయ్య (19), షేక్ ఫైదుల్లా (19), షేక్ అన్వర్ బాషా (19) ద్విచక్ర వాహనంపై సుబ్బారావు వద్దకు చేరుకున్నారు. ఆయన్ను బెదిరించి చెట్ల పొదల్లోకి లాక్కెళ్ళి, అతని వద్దనున్నా రూ.6 వేల నగదును, మొబైల్‌ను, మూడు ఏటీఎం కార్డులను తీసుకున్నారు. సుబ్బారావు వద్ద ఇద్దరు కాపలా ఉండి, మరో యువకుడు ఏటీఎం కార్డులు తీసుకొని, పాస్‌వర్డు తెలుసుకొని నగరంలోని ఏటీఎం కేంద్రాల వద్దకు వెళ్లి నగదు డ్రా చేశారు. ఓ ఏటిఎం వద్ద రూ.25వేలు, మరో ఏటీఎం వద్ద రూ.500లు డ్రా చేశాడు. ఆ తర్వాత సుబ్బారావును బెదిరించి పంపారు. మరుసటి రోజూ చందన బ్రదర్స్ సమీపాన ఉన్న ఏటీఎం నుంచి రూ.24 వేలను, సంగడిగుంటలోని ఏటీఎం నుంచి రూ.25 వేలను డ్రా చేసుకున్నారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు, అదనపు ఎస్పీ సుబ్బరాయుడు,వెనుక నిందితులు

ఫోన్‌ను ప్రియురాలికి గిఫ్ట్‌గా ఇచ్చి , ఆపై చిక్కిన ముఠా

సుబ్బారావు నుంచి లాక్కున్న సెల్‌ఫోన్‌ను నిందితులలో ఒకడు తన ప్రియురాలికి గిఫ్ట్‌గా ఇచ్చాడు. ఆమె ఆ సెల్‌ఫోన్‌లో వేరే సిమ్‌తో వాడుకుంటోంది. ఐఎంఈఐ ద్వారా ఫోన్ కనుగొన్నారు. ఆ నెంబరుకు వచ్చే కాల్ సమాచారంలోని ఓ నెంబర్‌ను గుర్తించి, అతనికి ఫోన్ చేసి, వారికి తెలిసిన వ్యక్తికి బుడంపాడు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని సమాచారం ఇచ్చారు. అతను, పోలీసులు చెప్పిన ప్రదేశానికి చేరాడు. అతణ్ణి అదుపులోకి తీసుకొని విచారించగా ఆ యువతి వివరాలు వెల్లడించాడు. ఆమెనూ అదుపులోకి తీసుకొని విచారించగా విషయం బయటపడింది. పై ముగ్గురుని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.43వేల నగదును, సెల్‌ఫోన్‌ను, ఏటీఎం కార్డులను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. దోపిడీకి ఉపయోగించిన బైక్ గతంలో గోరంట్ల సమీపంలోని హోసన్నా మందిరం వద్ద అపహరించినట్లు గుర్తించారు.

ఇలా ఛేదించారు

ఈ కేసులో నల్లపాడు ఎస్‌ఐ అమీర్, ఐటీకోర్ బాలాజీ సమర్ధవంతంగా వ్యవహరించారు. సౌత్ డీఎస్పీ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేసు ఛేదించిన ఎస్‌ఐ అమీర్, ఐటీ కోర్ బాలాజీ, కానిస్టేబుల్ ఎం.రమేష్‌బాబు, మహిళా కానిస్టేబుల్ బి.అప్పమ్మలను అర్బన్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, రివార్డు అందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ సుబ్బరాయుడు, సౌత్ డీఎస్పీ శ్రీనివాసరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నేలబావిలో పడి మహిళ మృతి

అమరావతి: ప్రమాదవశాత్తు పొలంలోని నేల బావిలోపడి మహిళ మృతిచెందిన సంఘటన లింగాపురంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన సరిపూడి శివయ్య భార్య అంజమ్మ(48) ఉదయాన్నే తమ పొలంలో పని చేసేందుకు కూలీలతో పాటు వెళ్లింది. తమ చేలో ఉన్న నేల బావి వద్ద పని చేస్తుండగా కాలుజారి అందులో పడింది. సమీపంలోని కూలీలు చూసి రక్షించేలోపు మునిగి మృతిచెందింది.

ఆంధ్రజ్యోతి
4
మంగళగిరి
గుంటూరు । గురువారం 31 ఆగస్టు 2017
మంగళగిరి । తాడేపల్లి

జీఐఎస్ సర్వేకు సహకరించండి : కమిషనర్

మంగళగిరి టౌన్: జీఐఎస్ సర్వే నిమిత్తం ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్స్‌కు తగిన సమాచారం అందించి సహకరించాలని మున్సిపల్ కమిషనరు ఎన్‌వీ నాగేశ్వరరావు కోరారు. పట్టణ సమగ్రాభివృద్ధి కోసం, ప్రజలకు సత్వర సేవలు అందించడం, ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కోవడం కోసం జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సర్వే ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న ఇంటి నెంబర్లను మార్పు చేసి శాస్త్రీయ పద్ధతిలో కేటాయిస్తామని, పురప్రజలు సర్వేకు సహకరించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలు

- స్వామివారికి ప్రత్యేక అలంకరణలు
- పలు చోట్ల అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- ఊరేగింపుతో నిమజ్జనానికి తరలిన గణనాథులు

మంగళగిరి టౌన్: పట్టణంలో గణేశ్ నవరాత్రి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. భార్గవపేట ఎస్ఎస్ టాలెంట్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడిని చెరుకు గడలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్న సమారాధనను మాజీమంత్రి మురుగుడు హనుమంతరావు ప్రారంభించారు. మెయిన్ బజారులోని కాంగ్రెస్ కార్యాలయం ఎదురుగా శ్రీ అభయ గణపతి భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని బుధవారం నిమజ్జనోత్సవానికి తరలించారు. మేళ తాళాలు, తప్పెట్లు, బాణాసంచా కాల్పులు, విచిత్ర వేషధారణలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి వద్ద ఉంచిన 52 కిలోల లడ్డూకు వేలంపాట నిర్వహించారు. పూలమార్కెట్ సెంటరులో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని బుధవారం సాయంకాలం నిమజ్జనం చేశారు. ప్రత్యేక అలంకరణలు, మేళ తాళాలు, బాణాసంచా కాల్పులతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ సంకా బాలాజీగుప్తా, ఆర్యవైశ్య సంఘాల నాయకులు మద్దుల శివశంకర ప్రసాద్, దేవతి భగవన్నారాయణ, కొలిశెట్టి రాము, నల్లగొండ సాంబశివరావు, సుధీర్, శివాజీ, సునీల్, దిలీప్‌కుమార్, రవి పాల్గొన్నారు.




గణనాథునికి చెరుకు గడలతో అలంకరణ, అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ మంత్రి హనుమంతరావు

చవితి పందిళ్ల వద్ద అన్నదాన కార్యక్రమాలు..

మంగళగిరి: పట్టణంలోని పలు వినాయక చవితి పందిళ్ల వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రత్నాలచెరువు సుందరయ్య నగర్‌లో భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, బాలగణపతి ఉత్సవ సేవా సంఘం కన్వీనరు మునగపాటి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు డోకిపర్తి శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు ఆకురాత్రి నాగేంద్రం, వడిశ సురేష్, అనంత ఫణికృష్ణ, బీరక మల్లేశ్వరరావు, సాయి, ఉమ్మడిశెట్టి తిరుపతిరావు, చీపూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీశైలనగర్‌లోని వినాయకుని పందిరి వద్ద అందె వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బట్టు భవానీ ప్రసాద్, కూరపాటి జోగేశ్వరరావు, కొడాలి అనిల్ కుమార్, సాధు వేణుగోపాల్, గోపి సతీష్, సాదు కృష్ణ, కోడె సతీష్ పాల్గొన్నారు.



శ్రీశైల నగర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ

బైకు అపహరణ

మంగళగిరి టౌన్: పట్టణంలోని భార్గవపేటలో మంగళవారం రాత్రి ఓ ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది. బాధితుడు కున్నెర్ల వెంకట శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... ఏపీ07ఏయూ0232 నెంబరు గల తన పల్సర్ ద్విచక్రవాహనాన్ని మంగళవారం రాత్రి ఎనిమిది గంటలకు భార్గవపేటలోని తన ఇంటి ముందు హ్యాండిల్ లాక్ చేసి నిలిపిఉంచారు. అర్ధగంట తరువాత వచ్చి చూడగా బైకు కనిపించలేదు. చుట్టుపక్కల వెదికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

అరవింద విద్యార్థిని ప్రతిభ

మంగళగిరి: అంతర్జాతీయ ఆటల దినోత్సవం సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) నిడుబ్రోలులోని ధూళిపాళ్ల వీరయ్య చౌదరి హైస్కూల్‌లో నిర్వహించిన చెస్ పోటీలలో మంగళగిరి అరవింద మోడల్ స్కూల్ విద్యార్థిని బి.పూజిత ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. ఈ మేరకు బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అరవింద డైరెక్టర్ బి.ఇంద్రాణి, ప్రిన్సిపాల్ శివకుమార్, ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పూజితను అభినందించారు.

ఆకట్టుకున్న మెప్మా బజార్

మంగళగిరి: పురపాలక సంఘం ఆధ్వర్యాన బుధవారం ఏర్పాటు చేసిన మెప్మా బజార్ ఆకట్టుకుంది. పట్టణంలోని స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యులు తమ వ్యాపార ఉత్పత్తులను మెప్మా బజారు ద్వారా ప్రదర్శించి విక్రయించారు. మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, కమిషనర్ ఎన్‌వీ నాగేశ్వరరావు మెప్మా బజారును సందర్శించి మహిళా సంఘాలను అభినందించారు. యంగ్ లాజిక్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో డీటీపీ, ట్యాలీ కోర్సులలో మంగళగిరి ఎస్ఎస్ఆర్ విలాస్-6లో ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా కల్పించనున్నట్లు కమిషనరు నాగేశ్వరరావు తెలిపారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుధారాణి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎం.సుధాకర్, జె.ప్రభావతి, ఎండీ అరీఫా సుల్తానా, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు గోలి శివపద్మ, స్లమ్ సమాఖ్య రిసోర్స్ పర్సన్లు, సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ మోడల్ ప్రీస్కూల్స్ ప్రారంభం



అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ చిరంజీవి

మంగళగిరి టౌన్: పట్టణంలోని గాజుల వారి వీధి, శాలివాహన బజార్లలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ మోడల్ ప్రీస్కూల్స్‌ను మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి బుధవారం ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు వర్క్, డ్రాయింగ్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, కమిషనర్ నాగేశ్వరరావు, డీఈ ఏడుకొండలు, సీడీపీవో భారతి, కౌన్సిలరు ఉడతా శ్రీనివాసరావు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

డాక్టర్ బంగార్రావు హఠాన్మరణం



డాక్టర్ బంగార్రావు(ఫైల్)

మంగళగిరి: మంగళగిరి ప్రాంతంలో రెండు దశాబ్దాలకుపైగా వైద్య సేవలందించిన డాక్టర్ బంగార్రావు (68) మంగళవారం సాయంత్రం హఠాన్మరణం చెందారు. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా విశేష సేవలు అందించారు. మంగళగిరి హాస్పిటల్స్ రోడ్డులో క్లినిక్ నడుపుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారు. ప్రభుత్వ వైద్యునిగా ఉద్యోగ విరమణ చేసిన అనంతరం విజయవాడ డోర్నకల్ రోడ్డులో ఆసుపత్రిని ఏర్పాటు చేసి అక్కడే స్థిరపడ్డారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన తీవ్ర అస్వస్థతకు గురై గుండెపోటుతో మృతిచెందారు. మంగళగిరికి చెందిన పలువురు వైద్యులు, ప్రముఖులు బంగార్రావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులవ్వాలి

- మాతా శివచైతన్య సరస్వతి



సమావేశంలో ప్రసంగిస్తున్న మాతా శివచైతన్య సరస్వతి

మంగళగిరి టౌన్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ఆలవాలమైన హిందూ ధర్మం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని చైతన్య తపోవన్ వ్యవస్థాపకులు మాతా శివచైతన్య సరస్వతి పిలుపునిచ్చారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి ప్రాంతీయ మహిళా సమావేశం మంగళగిరి టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశాలు రెండు రోజులపాటు జరగనున్నాయి. తొలిరోజు మాతా శివచైతన్య సరస్వతీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపన్యసించారు. సనాతన సంప్రదాయాలు, భారతీయ సంస్కృతి, కుటుంబ వ్యవస్థలను కాపాడుకోవాలంటే ముందుగా మనం హిందూ ధర్మాన్ని ఆచరించి, ఆ ధర్మాన్ని భావితరాలకు అందించేలా కృషి చేయాలన్నారు. పరమత వ్యామోహం వలదన్నారు. సమావేశంలో సమరసత ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్, దేవికా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు విజయ భారతి, అర్చకులు దీవి అనంత పద్మనాభాచార్యులు, శ్యామ్‌ప్రసాద్, రామనాథశర్మ, జనార్ధన్, నాలుగు జిల్లాల నుంచి విచ్చేసిన మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. రెండవ రోజు గురువారం జరిగే ముగింపు సమావేశంలో శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి, దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధ పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

- ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

మంగళగిరి రూరల్ : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది బంగారు బాటలు వేసే ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఆత్మకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన హెచ్ఎం పదవీ విరమణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. హెచ్ఎం సీహెచ్ జార్జ్ పదవీ విరమణ సభను పాఠశాల ఆవరణలో నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధిస్తూ వారి మేధస్సు అభివృద్ధికి పాటుపడే ఉపాధ్యాయులను శాశ్వతంగా గుర్తుంచుకుంటారన్నారు. మరో ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని, వారు అందించే సేవలే శాశ్వతంగా గుర్తింపు పొందుతాయన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్ది సమాజ ప్రయోజకులుగా రూపొందించటంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని అన్నారు. అనంతరం హెచ్ఎం జార్జ్‌ని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో విల్సన్‌వినోద్, ఉపాధ్యాయ సంఘాల నేతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఊర్వశి	ఆనందో బ్రహ్మ
గోపాలకృష్ణ	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు.. నేనే మంత్రి
విజయ	జయజానకీ నాయక

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411231



తాగునీటి సమస్యపై కౌన్సిల్‌లో సభ్యుల నిలదీత

● పైపులైను తరచూ మరమ్మతులకు గురవడంపై అసహనం ● కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్

తాడేపల్లి టౌన్ : మున్సిపాలిటికీ పన్నుల రూపేణ కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా పురప్రజలకు శుభ్రమైన తాగునీటిని అందించలేని దుస్థితిలో ఉన్నామా అంటూ కౌన్సిలర్లు ఈదులమూడి డేవిడ్‌రాజు, ఓలేటి రాము, ఎండీ గోరేబాబు మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, చైర్‌పర్సన్ కొయ్యగూర మహాలక్ష్మిని నిలదీశారు. తాడేపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ మహాలక్ష్మి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఓ సభ్యుడు మాట్లాడుతూ కృష్ణనగర్ ప్రాంతంలో మున్సిపల్ కుళాయి ద్వారా కలుషిత నీరు వస్తోందని, ప్రజలు ధర్నా చేసే వరకూ వచ్చారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఆలోచించాలన్నారు. పైలట్ ప్రాజెక్టు నుంచి కృష్ణనగర్ పాత పంచాయతీ కార్యాలయం వరకూ గల ఓవర్ హెడ్ ట్యాంకుకు నీటిని సరఫరా చేసే హెచ్‌డీ పైప్‌లైన్ తరచూ మరమ్మతులకు గురవుతోందని అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టి డబ్బులు రికవరీ చేయాలని కౌన్సిలర్ డేవిడ్ డిమాండ్ చేశారు. తమ వార్డులో అభివృద్ధి పనులు జరగడం లేదని, కరెంటు స్తంభాలు మంజూరైనా ఇంతవరకు వేయలేదని టీడీపీ కౌన్సిలర్ ఇట్టా భాస్కర్ చైర్‌పర్సన్‌పై ధ్వజమెత్తారు. దీంతో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు ఇంత వరకూ ఎందుకు ఇవ్వలేదని సభ్యుడు రాము ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్లు ముందుగా జీతాలు చెల్లించి ఆపై మున్సిపల్ అధికారులు ఇచ్చిన చెక్‌ను బ్యాంకులో మార్చుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కౌన్సిలర్లు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, డేవిడ్‌రాజు, గోరేబాబు అన్నారు. కమిషనర్ శివారెడ్డి మాట్లాడుతూ వార్డులలో అధికారుల పర్యటనను ఖరారు చేసి ఫోన్ నెంబర్లు కూడా గోడలపై రాయిస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ శివారెడ్డి, ఏఈ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు చిన్నపోతుల చిన్న, ఇట్టా భాస్కర్, కేళి వెంకటేశ్వరరావు, నీలిమాదేవి, నిర్మల, ధనలక్ష్మి, పావని తదితరులు ఉన్నారు.


తాగునీటి సమస్యపై ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు

'రైతు సేవలో రెవెన్యూ శాఖ' సదస్సులో 14 అర్జీలు

తాడేపల్లి టౌన్: తాడేపల్లి కచేరి వద్ద బుధవారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సుకు రైతుల నుంచి 14 అర్జీలు వచ్చాయి. సదస్సులో తహసీల్దారు పద్మనాభుడు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న సదస్సుల్లో రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీలు అందజేయాలని, సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు


విద్యతోనే మహిళాభివృద్ధి సాధ్యం

తాడేపల్లి టౌన్ : విద్యతోనే మహిళాభివృద్ధి సాధ్యమని గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ ఉషా అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధిలో భాగంగా డోలాస్‌నరగ్‌లోని సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లైఫ్, ఎడ్యుకేషనల్, పర్సనాల్టీ డెవలప్‌మెంట్ స్కిల్స్ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. సమాజంలో అనేక వృత్తులు ఉన్నాయని, వాటిలో తమ అభివృద్ధికి సరిపడే వృత్తులను ఎంచుకుని ఆదాయం పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వక్తలు కిషోర్, రాణి, ఝాన్సీ, నాగమణి, సురేష్, సుగుణ పాల్గొన్నారు.

సీపీఎం నేత దర్శనపు హుస్సేన్ వర్ధంతి సభ

తాడేపల్లి టౌన్ : దివంగత సీపీఎం నేత దర్శనపు హుస్సేన్ 8వ వర్ధంతిని పురస్కరించుకుని తాడేపల్లి ముగ్గురోడ్డులో సీపీఎం నేతలు వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, వేముల దుర్గారావు, సోలా ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.





పట్టణాల్లోని ముస్లిం మైనార్టీల ప్రాంతాలకు

మహర్దశ



అంగన్‌వాడీ కాన్వెంట్‌లో బాలలను ఆకట్టుకునేలా గోడలపై తీర్చిదిద్దిన చిత్రాలు

నరసరావుపేట: పురపాలక సంఘాల్లో ముస్లిం మైనార్టీలు నివసించే ప్రాంతాలకు మహర్దశ పట్టనుంది. ఈ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. నంద్యాలలో చేపట్టిన అభివృద్ధి పనుల తరహాలో జిల్లాలోని అన్ని పట్టణాల్లో ప్రగతి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముస్లిం మైనార్టీలు నివసించే ప్రాంతాలలో తొలి దశలో గర్భిణులు, చిన్నారుల కోసం అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించనున్నారు.

ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేరకు పురపాలక సంఘాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించేందుకు స్థలాలను గుర్తించాయి. వీటిలో భవనాలు నిర్మించేందుకు వ్యయ అంచనాలను కూడా రూపొందించారు. బుధవారం ఉదయం అందిన ఆదేశాల మేరకు అదే రోజు రాత్రి కల్లా భవనాల కోసం స్థలాలను గుర్తించి నిర్మాణ వ్యయ నివేదికలను పురపాలక సంఘాల్లోని అధికారులు తయారు చేశారు. వీటిని ఉన్నతాధికారులకు హడావుడిగా పంపించి వేశారు. సుమారు రూ.16 కోట్లు భవనాల నిర్మాణానికి వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు.

ఒక్కో భవనానికి రూ.12-14 లక్షలు...

గుంటూరు కార్పొరేషన్‌తో సహా 12 పురపాలక సంఘాలలో సుమారు 120 వరకు నూతనంగా అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మితం కానున్నాయి. ఒక్కొక్క భవనం నిర్మాణ వ్యయాన్ని రూ.12 నుంచి రూ.14 లక్షలుగా పురపాలక సంఘ అధికారులు అంచనాలు తయారు చేశారు. ముస్లిం మైనార్టీలు నివసించే ప్రాంతాలలోని మునిసిపల్ స్కూల్స్‌లో ఖాళీగా వున్న స్థలాలను అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి కేటాయించనున్నారు. ఈ ప్రక్రియ అంతా మునిసిపాలిటీలు పూర్తి చేసినా కేంద్రాల నిర్మాణం మాత్రం ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ నిధులతో నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులను కూడా ప్రభుత్వం సమాయత్తం చేస్తోంది. తొలి దశలో అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తి చేసి తదుపరి ఆయా ప్రాంతాలలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి వాటిని నిర్మిస్తారు. ఒక్క నరసరావుపేట పురపాలక సంఘంలోనే తొమ్మిది చోట్ల అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి వ్యయం అంచనాలు రూపొందించారు. ప్రగతి పనులు పురపాలక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించాలని సూత్ర ప్రాయంగా నిర్ణయించారు.

కాన్వెంట్లుగా అంగన్‌వాడీ కేంద్రాలు

పట్టణాల పరిధిలో 422 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో ఇప్పటికే 175 కేంద్రాలను అంగన్‌వాడీ కాన్వెంట్‌లుగా మార్చారు. వీటిని పురపాలక సంఘాల నిధులతో అభివృద్ధి చేశారు. మునిసిపల్, మైనార్టీలు నివసించే ప్రాంతాలలో కూడా నూతన భవనాలను నిర్మించి అంగన్‌వాడీ కేంద్రాలను కాన్వెంట్‌లుగా మార్చనున్నారు. గర్భిణులకు కూడా పౌష్టికాహారం అందించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నారు. నూతనంగా నిర్మించబోయే భవనాలలో అన్ని వసతులు కల్పిస్తారు. రెండు గదులు, వరండా, వంట గది నిర్మించే విధంగా మునిసిపాలిటీలు నిర్మాణ వ్యయాన్ని అంచనా వేశాయి. మొత్తం మీద ముస్లింలు నివసించే ప్రాంతాలలో గర్భిణులకు, ఐదేళ్ళ లోపు బాల బాలికలకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం, పిల్లలకు మెరుగైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

చిన్నారులకు యూనిఫాం...

ప్రస్తుతం పురపాలక సంఘాలలో ఈ ఏడాది ప్రారంభించిన ప్రీ స్కూల్స్‌లో పురపాలక సంఘాలు వివిధ వసతులను కల్పించాయి. పురపాలక సంఘ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న గదుల్లో, కమ్యూనిటీ హాల్స్‌లో అంగన్‌వాడీ కాన్వెంట్‌లను అభివృద్ధి చేశారు. ఈ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు యూనిఫాం కూడా ఏర్పాటు చేసేందుకు మునిసిపాలిటీలు చర్యలు తీసుకుంటున్నాయి. మరో 15 రోజుల్లో యూనిఫాం కూడా చిన్నారులకు పంపిణీ చేసే అవకాశం ఉంది. ఆడియో, వీడియో విద్య ద్వారా చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కాన్వెంట్లలో ఎల్‌ఈడీ టీవీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని కాన్వెంట్లలో టీవీలు ఏర్పాటుచేశారు. ముస్లిం మైనార్టీలు నివసించే ప్రాంతాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించనుంది. అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ నుంచి త్వరలోనే నిధులు మంజూరు కానున్నట్లు సంబంధిత అధికారులు చెపుతున్నారు.

ఏఎస్‌ఐ కుటుంబానికి చెక్కు అందజేత



ఇస్మాయిల్ భార్యకు చెక్కు అందిస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

గుంటూరు: విధులు నిర్వహిస్తూ జూన్ 1న అనారోగ్యంతో మృతి చెందిన ఏఎస్‌ఐ ఇస్మాయిల్ భార్య రజియా సుల్తానాకు రూ.4 లక్షల భద్రత చెక్కును రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు బుధవారం అందజేశారు. ఇస్మాయిల్ 1983లో పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా చేరారు. చుండూరు, మాచర్ల, ఐనవోలు, శావల్యాపురం, సత్తెనపల్లి, చెరుకుపల్లి, పిడుగురాళ్ళ, అడవులదీవి, పట్టాభిపురం పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారు. కాకుమాను పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా, పదోన్నతిపై ఏఎస్‌ఐగా దుర్గి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపివో, ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ పూర్ణ చంద్రరావు, డిపివో, స్టోర్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాగు వ్యయం తగ్గించి ఆదాయం పెంచాలి

● అధికారులతో ట్రెయినీ కలెక్టర్ సమీక్ష

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వ్యవసాయ రంగంలో ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచడంపై అధికారులు, ఉద్యోగులు దృష్టి పెట్టాలని ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పున్‌థకర్ సూచించారు. కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం ఆయన అధికారులతో సమీక్షించారు. సమావేశానికి జేడీ కృపాదాస్ అధ్యక్షత వహించారు. స్వప్నిల్ ప్రసంగిస్తూ రైతులు విచ్చలవిడిగా ఎరువులు, పురుగు మందులు ఉపయోగిస్తున్నారని అన్నారు. భూసార పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటిస్తే ఖర్చులు తగ్గి వ్యవసాయ ఉత్పత్తుల్లో నాణ్యత పెరుగుతుందని చెప్పారు. క్షేత్ర స్థాయిలో రైతుల్లో అవగాహన పెంచాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో నాణ్యత లోపించడంతో విదేశాలకు ఎగుమతులు తగ్గుతున్నట్లు చెప్పారు. జేడీ కృపాదాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ, పొలం పిలుస్తోంది. చంద్రన్న క్షేత్రాలు, విత్తనోత్పత్తి, భూ ఆరోగ్య పథకం, కౌలు రైతులకు రుణాలు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఖర్చులు తగ్గించడం కోసం యాంత్రీకరణ పథకంలో వరికోత యంత్రాలు, భూమిని చదును చేసే రోటోవేటర్స్, కల్టివేటర్స్, తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడంతో పాటు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుతున్నట్లు తెలిపారు. కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో డీడీ తిరుపయ్య, ఏడీలు పద్మావతి, రామ్మోహన్, సీతాదేవి, ఏఈవో జగన్, తదితరులు వివిధ అంశాలను ట్రైనీ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.



వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న ట్రెయినీ కలెక్టర్ స్వప్నిల్

హంతక జంటకు జీవిత ఖైదు

● గౌరవంగా బతకమని చెప్పిన మహిళను కొరికి చంపిన కొడుకు, కోడలి కేసులో కోర్టు తీర్పు

నరసరావుపేట లీగల్: సమాజంలో గౌరవంగా జీవించమని సలహా ఇచ్చిన మహిళను కొడుకు, కోడలు దారుణంగా హతమార్చినట్లు నేరం రుజువవ్వడంతో నిందితులు వినుకొండకు చెందిన మాకినేని శ్రావణ్య, మాకినేని సందీప్‌లకు జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కే జయకుమార్ బుధవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి: వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులో గల సీతారామ టవర్స్‌లో నివసించే మాకినేని శివసుబ్బారావు భార్య సత్యశ్రీని కొడుకు సందీప్, కోడలు శ్రావణ్య కలసి గతేడాది హతమార్చారు. ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న తాము సమాజంలో గౌరవంగా బతకాలనీ, బాధ్యతగా ఉద్యోగమో వ్యాపారమో చేయాలని కొడుకుకు సత్యశ్రీ సలహా ఇచ్చింది. తల్లి మాటలు సందీప్‌తో పాటు అతడి భార్యకు ఆగ్రహం కలిగించాయి. బీటెక్ మధ్యలో ఆపేసిన సందీప్, బీఎస్సీ, బీఈడీ చదివిన శ్రావణ్య 2016 మే 23 ఉదయం శివసుబ్బారావు మార్నింగ్ వాక్‌కు వెళ్ళిన సమయంలో సత్యశ్రీ గదిలోకి వెళ్లారు. సందీప్ తన తల్లిపై దాడి చేసి 11 చోట్ల దారుణంగా కొరికాడు. దోపిడీదొంగలు తమపై దాడి చేసి తమ సత్యశ్రీని హతమార్చారని సందీప్, శ్రావణ్య నమ్మించే ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారించటంతో వాస్తవాలు బయట పడ్డాయి. పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువవ్వటంతో కోర్టు వారిద్దరికీ జీవిత ఖైదు విధించింది. ప్రాసిక్యూషన్‌ను ఏపీపీ పంగులూరి ఆంజనేయులు చౌదరి నిర్వహించారు.

మరో రెండు దఫాలు విచారణ

● కార్మెల్ కొండ క్వారీలో దుర్ఘటనపై తెనాలి ఆర్డీవో వెల్లడి

ఫిరంగిపురం: స్థానిక కార్మెల్ కొండ క్వారీలో గత మే నెలలో జరిగిన దుర్ఘటనకు సంబంధించి మరో రెండు దఫాలు విచారణ జరపాల్సి ఉందని తెనాలి ఆర్డీవో జీ నరసింహులు అన్నారు. బుధవారం ఫిరంగిపురంలోని తహసీల్దార్ కార్యాలయంలో న్యాయ విచారణ చేపట్టిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే మృతుల రక్త సంబంధీకులను విచారించామన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఏడో వ్యక్తి మండే శాయి రామ్ రక్త సంబంధీకులను, పోలీసు, మైనింగ్, క్వారీ యజమానులను విచారించాల్సి ఉందని చెప్పారు. ఇప్పటికే ఈ నెల 9వ తేదీన మొదటి సారి విచారణ జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, వేమూరు తహసీల్దార్ ఏ కోటిరెడ్డి, ఫిరంగిపురం తహసీల్దార్ జే పార్దసారథి, డీటీ కేఎస్ చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ దివ్యాంగురాలి మృతి

సత్తెనపల్లి: దాదాపు నెలరోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురై తీవ్రగాయాలపాలైన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన చొప్పవరపు ఆదిలక్ష్మి (35 నెలరోజుల క్రితం ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాద వశాత్తు చీరకు నిప్పంటుకొంది. తీవ్రంగా గాయపడడంతో కుటుంబసభ్యులు ఆమెను క్రితం చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం ఆమె కుటుంబసభ్యులు మూడు రోజుల క్రితం ఇంటికి తీసుకువచ్చారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆమె మృతిచెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆదిలక్ష్మి దివ్యాంగురాలు ఆమెకు వినపడదు, మాటలు రావు. భర్త గతంలోనే మృతిచెందాడు.

‘నవ్యాంధ్రాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి’

ఏఎన్‌యూ: నవ్యాంధ్ర అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ (టీఎన్‌ఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. బ్రహ్మం చౌదరి అన్నారు. వర్సిటీ ప్రాంగణంలో బుధవారం టిఎన్‌ఎస్‌ఎఫ్ వర్సిటీ శాఖ నూతన కమిటీ నియామక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, టీడీపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విద్యార్థుల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు.

నూతన కమిటీలో...

వర్సిటీ టీఎన్‌ఎస్‌ఎఫ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆకుల తులసి, ఉపాధ్యక్షులుగా రామయోగి, ఎన్.గురు ప్రసాద్, జనరల్ సెక్రటరీలుగా పి.శశిధర్ గౌడ్, ఎ.గోపీ, జాయింట్ సెక్రటరీగా ఎం.పోతురాజు, పి.అఖిల్, తేజ, కోశాధికారిగా జి.గురవయ్య, కార్యవర్గ సభ్యులుగా పి.శోభన్‌శంకర్, షేక్ రజాక్, కె.సతీష్ తదితరులు నియమితులయ్యారు.

చలో.. సింగపూర్..!



- అంతర్జాతీయ సర్వీసులకు తొలి అడుగు
- స్కూట్ ఎయిర్‌వేస్ ఆసక్తి
- సీఎంవో కార్యాలయానికి ప్రతిపాదన
- ఎయిర్‌పోర్టు అధికారులతో త్వరలో సమావేశం
- అరబ్ ఎమిరేట్స్‌కు విమాన సర్వీసు
- కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చర్చలు
- ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా కాలుమోపనున్న సర్వీసులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అమరావతి రాజధానికి తలమానికమైన విజయవాడ ఎయిర్‌పోర్టులో ఒకవైపు అంతర్జాతీయ టెర్మినల్ బిల్డింగ్ ముస్తాబవుతుంటే .. మరోవైపు అంతర్జాతీయ విమాన సర్వీసులకు మార్గం సుగమం అవుతోంది. అంతర్జాతీయ హోదా వచ్చిన తర్వాత విదేశాలకు విమాన సర్వీసులు తిరగటానికి అవసరమైన కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ శాఖల ఏర్పాటుకు చకచకా పనులు జరుగుతుండగా, విదేశాలకు విమాన సర్వీసులు తిప్పటానికి సింగపూర్, గల్ఫ్ దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. సింగపూర్‌కు చెందిన ప్రైవేటు విమానయాన సంస్థ 'స్కూట్ ఎయిర్‌వేస్' నేరుగా విజయవాడకు సర్వీసు నడపటానికి రాష్ట్రప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు గతంలో సింగపూర్ వెళ్లినపుడు అక్కడి నుంచి విమాన సర్వీసులు నడపటానికి ఉన్న అవకాశాల మీద చర్చించారు. సింగపూర్‌లో ఉన్న స్థానిక విమానయాన సంస్థలకు ఏపీలోని నూతన రాజధానిలోని విజయవాడ విమానాశ్రయానికి ఉన్న వనరులు, అవకాశాలకు సంబంధించి సమాచారాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో సింగపూర్‌కు చెందిన స్కూట్ ఎయిర్‌వేస్ సంస్థ తాజాగా సర్వీసును నడపటానికి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తోంది. సీఎంవో కార్యాలయ స్థాయిలో ప్రస్తుతం ఈ విమాన సర్వీసు రాకకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తర ప్రక్రియ జరుగుతోంది. ఇంకా విజయవాడ ఎయిర్‌పోర్టు అథారిటీ అధికారులతో ఈ సంస్థ సంప్రదింపులు జరపలేదు. త్వరలోనే ఈ సంస్థ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)లతో సంప్రదింపులు చేయనున్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాత ఎయిర్‌పోర్టు అధికారులతో కూడా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎప్పుడు సమావేశమయ్యేది వివరాలు తెలియాల్సివుంది. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్కూట్ ఎయిర్‌వేస్ సంప్రదింపులు జరపటానికి మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఇప్పటికప్పుడు విమాన సర్వీసు నడిపితే ప్రయాణికులు ఆస్థాయిలో లేకపోతే నష్టపోతామన్న భావనతో ప్రభుత్వం నుంచి తగిన గ్యారంటీని ఈ సంస్థ కోరుతున్నట్టు సమాచారం. ప్రాంతీయ కనెక్టివిటీలో భాగంగా తిరుపతి, కడప, హైదరాబాద్‌లకు సర్వీసులు నడుపుతున్న దేశీయ విమానయాన సంస్థ ట్రూజెట్‌కు రాష్ట్రప్రభుత్వం మినిమం గ్యారంటీ ఇస్తోంది. ఆ స్థాయిలో సీట్లు బుక్ కాకపోతే గ్యారంటీ ఇచ్చిన సీట్ల వరకు తిరిగి ఆ సంస్థకు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తోంది. ఇదే తరహాలో సింగపూర్‌కు చెందిన స్కూట్ ఎయిర్‌వేస్ కూడా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. ఈ ప్రక్రియ ప్రభుత్వ స్థాయిలో ఉండటం వల్ల ఇంకా ఒక కొలిక్కి రాలేదు. త్వరలోనే దీనికి సంబంధించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గల్ఫ్‌దేశమైన అరబ్ ఎమిరేట్స్‌కు కూడా విమాన సర్వీసు నడటానికి మార్గం సుగమం అవుతోంది. కేంద్రప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనలు జరుగుతున్నాయి. అరబ్ ఎమిరేట్స్‌తో కేంద్రప్రభుత్వ ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా ఆ దేశానికి సంస్థ ఆసక్తి చూపిస్తోంది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు ప్రత్యేకంగా తీసుకుని అరబ్ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటు సింగపూర్, అటు అరబ్ ఎమిరేట్స్‌కు విమానాలు ఏకకాలంలో ప్రారంభమైతే.. దక్షిణ, తూర్పు ఆసియా దేశాలకు విమానాలు నడుస్తున్నట్టు అవుతుంది.

చెన్నైకు ఎయిర్ ఇండియా విమానం

ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకు నూతన సర్వీసును సెప్టెంబర్ నుంచి ప్రారంభించబోతోంది. ఇప్పటి వరకు ఉదయం, సాయంత్రాలలోనే చెన్నైకు విజయవాడ నుంచి విమానాలు ఉన్నాయి. ఎయిర్ ఇండియా సర్వీసుతో మధ్యాహ్నం కూడా ఎయిర్‌పోర్టు నుంచి సర్వీసు ప్రారంభం అవుతుంది. చెన్నై నుంచి ఉదయం 10.55 గంటలకు విజయవాడ బయలు దేరుతుంది. విజయవాడకు మధ్యాహ్నం 12.25 కల్లా చేరుకుంటుంది. తిరిగి ఇక్కడి నుంచి 12.35కు సర్వీసు బయలు దేరుతుంది. చెన్నైకు 1.55 కల్లా చేరుకుంటుంది. ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుస్తుంది.



గన్నవరం విమానాశ్రయంలో అంతర్జాతీయ టర్మినల్ భవనం

రాజధానిలో కేటుగాడు!

- సచివాలయం, రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిలువుదోపిడీ
- ఆటోడ్రైవర్ల పిల్లలే టార్గెట్
- రూ. లక్షల్లో కాజేసి ఉడాయింపు



ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఆ కేటుగాడి వయసు 30 నుంచి 35 సంవత్సరాల మధ్యన ఉంటుంది. జిల్లాలో ఒక సీనియర్ ప్రజాప్రతినిధికి అనుచరుడిగా చెప్పుకొంటూ సచివాలయం, రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు వలవేసి జిల్లా కేంద్రంలో అందినకాడికి దండుకొంటున్నాడు. అనుమానం రాకుండా ఉండేందుకు ఫోన్ నెంబర్, బ్యాంకు అకౌంట్ నెంబర్లు కూడా ఇస్తున్నాడు. ఎన్నిరోజులైనా ఉద్యోగం ఇప్పించకపోవడంతో తాము మోసపోయామని గుర్తిస్తున్న బాధితులు లబోదిబోమంటున్నారు. ఆటోడ్రైవర్లను, వారి పిల్లలను టార్గెట్‌గా చేసుకొని ఈ మోసకారి నైసుగా దోచేస్తున్నాడు.

ఆటోలు నడుపుకొంటూ జీవనం సాగించే 40 నుంచి 50 ఏళ్ల వయసున్న డ్రైవర్లకు ఈ మోసగాడు వల విసురుతున్నాడు. ఆటో ఎక్కి ఫోన్‌లో డ్రైవర్‌కు వినిపించేలా వేరొకరితో సంభాషిస్తున్నట్లు నటిస్తాడు. ఆ సంభాషణలో ప్రధానంగా రైల్వే, సచివాలయంలో ఉద్యోగాలు ఉన్నాయని పదేపదే ఉచ్చరిస్తాడు. తనకు ఎలాంటి నగదు ఇవ్వాల్సిన పని లేదని, సంబంధిత మేనేజర్‌కు కొంతమొత్తం ముట్టజెబితే ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగం మీ పిల్లాడి సొంతం అని నమ్మిస్తున్నాడు. తొలుత రైల్వేలో ఉద్యోగం ఉందని చెబుతాడు. ఆ ఉద్యోగానికి రూ. 10లక్షల వరకు ఖర్చు అవుతుందని, అయితే జీతం స్టార్టింగే నెలకు రూ. 50వేల పైగా ఉంటుందని పేర్కొంటాడు. తాము అంత పెట్టలేమన్న వాళ్లతో సచివాలయంలో టెండర్స్ ఆఫీసులో మేనేజర్ కింద అసిస్టెంట్ పోస్టు ఉన్నదని, దానికి నెలకు రూ.18,500 జీతం వస్తుందని నమ్మబలుకుతాడు. ఇందుకు రూ.లక్ష వరకు తనకు ఇస్తే సరిపోతుందని చెబుతుండటంతో ఆటోడ్రైవర్లు నమ్ముతున్నారు. తాము పడుతున్న కష్టం తమ పిల్లలు పడకూడదన్న ఉద్దేశంతో ఆ కేటుగాడికి రెండు, మూడు దఫాలుగా డబ్బులు చెల్లించారు. పిల్లాడి విద్యార్హతల సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. తీరా ఆ కేటుగాడు అందినకాడికి నగదు లాగేసుకొని ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ చేస్తున్నాడు.

తన పేరు బాలుకుమార్ చౌదరిగా ఆ కేటుగాడు పరిచయం చేసుకుంటాడు. తాను ఫలాన అధికార పార్టీ ప్రజాప్రతినిధికి పర్సనల్ అని నమ్మిస్తాడు. నాయకులతో దిగిన ఫొటోలు చూపిస్తుండటంతో అమాయక నిరుద్యోగులు, ఆటోడ్రైవర్లు అతని మాటలు నమ్మి వలలో చిక్కుకొంటున్నారు. కొరిటెపాడు ప్రాంతానికి చెందిన ఒక ఆటోడ్రైవర్ కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని ఇప్పటివరకు నాలుగు దఫాలుగా రూ. 70వేలు కాజేశాడు. రెండు రోజుల క్రితం ఆ ఆటోడ్రైవర్ ఎలాగొలా ఆ కేటుగాడిని పట్టుకొని గట్టిగా నిలదీయడంతో మీ డబ్బులు మీకు తిరిగి ఇచ్చేస్తానని చెప్పి ఏటీఎం కార్డు నెంబర్ అడిగాడు. మాయమాటలు చెప్పి సీవీవీ నెంబర్ కూడా తెలుసుకొని బ్యాంకు అకౌంట్‌లో ఉన్న నగదు మొత్తాన్ని లాగేశాడు. ఈ మోసగాడి ఫోన్ నెంబర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అకౌంట్ నెంబర్ బాధితుల వద్ద ఉండటంతో వాటి ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సంసిద్ధమయ్యారు.

రాష్ట్రానికి పేరుతెస్తా

● ఆర్చరీ క్రీడాకారణి జ్యోతిసురేఖ
● ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

ఎయిర్‌పోర్టు(గన్నవరం): అర్జున్ అవార్డు సాధించటం ఎంతో సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులు సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా చాటుతానని ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతిసురేఖ అన్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా అర్జున అవార్డు అందుకున్న అనంతరం ఆమె బుధవారం సొంతగడ్డపై కాలుమోపారు. ఈ సందర్భంగా గన్నవరం ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడారు. తన విజయానికి తల్లిదండ్రులు, అసోసియేషన్ కారణమన్నారు. వారు ఎంతో సహకారం అందించారని చెప్పారు. అర్జున్ అవార్డు తనకు వచ్చినట్లు కాదని రాష్ట్రానికి వచ్చినట్లు భావించాలని అన్నారు. విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యావాదాలు తెలిపారు. ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ క్రీడాకారులను సీఎం చంద్రబాబునాయుడు ప్రోత్సాహిస్తున్నారని చెప్పారు. చిన్న వయసులో జ్యోతిసురేఖ అర్జున్ అవార్డు సాధించటం గొప్ప విషయమన్నారు. గురువారం సీఎం అపాయింట్‌మెంట్ ఇచ్చారని ఘనంగా సత్కారం చేస్తామని చెప్పారు. సచివాలయంలో ఉన్నత ఉద్యోగం జ్యోతి సురేఖకు ఇవ్వాలని భావిస్తున్నామన్నారు.

ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

ఆర్చరీలో అర్జన్ అవార్డు సాధించి తొలి సారిగా నగరానికి విచ్చేసిన జ్యోతి సురేఖకు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి ఎయిరిండియా విమానంలో ఉదయం 8.30 గంటలకు ఇక్కడికి విచ్చేశారు.

ఎంపీ గోకరాజు గంగరాజు, విజయవాడ నగర మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి, కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు హరిబుల్ ఖాన్, హరికిషోర్, కమలేష్, ఎయిర్‌పోర్టు ఏసీపీ రాజీవ్‌కుమార్, కేఎల్‌యూ విద్యార్థులు పూలమాలలతో, దుశ్శాలువాలతో స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ వెళ్లారు.

కేఎల్‌యూ సహకారం మరువలేనిది

తాడేపల్లి: విలువిద్యలో అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతోపాటు ప్రతిష్టాత్మక అర్జున అవార్డు సాధించే స్థాయికి చేరుకోవడానికి కేఎల్ యూనివర్సిటీ అందిస్తున్న సహకారం మరువలేనిదని కేఎల్‌యూ విద్యార్థిని వెన్నం జ్యోతి సురేఖ అన్నారు. న్యూఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకుని బుధవారం కేఎల్‌యూకి వచ్చిన జ్యోతిసురేఖకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతిసురేఖ మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు క్రీడా పరికరాల సామగ్రి కొనుగోలుకు కేఎల్ యూనివర్సిటీ ఎంతగానో సహకరించిందన్నారు. అర్జున అవార్డు తో తాను సాధించిన విజయాలకు గుర్తింపు లభించినట్లయిందన్నారు. కేఎల్‌యూ ఉపాధ్యక్షుడు కోనేరు రాజాహరీన్ మాట్లాడుతూ క్రీడా రంగంలో ప్రతిష్టాత్మక అర్జున అవార్డును జ్యోతిసురేఖ అందుకోవడం తమ యూనివర్సిటీకేకాక రాష్ట్రానికి, దేశానికి కూడా గర్వకారణమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను కేఎల్‌యూ ప్రోత్సహిస్తుందని, వారి అర్హతలను బట్టి వివిధ కోర్సుల్లో ఫీజు రాయితీలతో ప్రవేశాలను కూడా కల్పిస్తున్నట్టు చెప్పారు. సమావేశంలో కేఎల్‌యూ వైస్‌చాన్సలర్ డాక్టర్ ఎల్‌ఎస్‌ఎస్ రెడ్డి, రిజిస్ట్రార్ టి.ఉమామహేశ్వరరావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్, క్రీడావిభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిషోర్, క్రీడా విభాగాధిపతి కమలేష్, జ్యోతి సురేఖ తండ్రి సురేంద్ర తదితరులు జ్యోతి సురేఖను అభినందించారు. తొలుత గన్నవరం విమానాశ్రయం వద్ద జ్యోతి సురేఖకు కేఎల్‌యూ విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.

అర్జున అవార్డును కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణకు చూపుతున్న జ్యోతిసురేఖ, చిత్రంలో ఎల్‌ఎస్‌ఎస్ రెడ్డి, రాజాహరీన్



పది శాతం ఫిక్స్



సస్పెండ్ అయిన డీడీ జయ చంద్రారెడ్డి

● ఉద్యానశాఖకు మామూళ్ల మరక
● ఏడాది నుంచి కమిషనర్‌కు ఫిర్యాదులు
● సర్వీస్‌లో నాలుగైదుసార్లు జయచంద్రారెడ్డి సస్పెన్షన్

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

ప్రభుత్వం ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు పెద్దమొత్తంలో సబ్సిడీలు ఇస్తుండగా ఆ శాఖలోని కొందరు అధికారులు, ఉద్యోగులు మామూళ్లను పిండుకుంటున్నారు. పది శాతం కమీషన్ ఇస్తేనే ఇక్కడ ఫైల్ కదులుతుంది. లేదంటే కొర్రీలే. రూ.లక్షల్లో సబ్సిడీ వస్తుంది. దానిలో పది శాతం ఇవ్వడానికి నష్టం ఏమిటి అంటూ బెదిరించి మరీ రైతులను పీక్కు తింటున్నారు. తాజాగా డీడీ జయచంద్రారెడ్డి వాయిస్‌ను రికార్డు చేసి మరీ రైతులు అధికారులకు ఫిర్యాదులు చేయడంతో మామూళ్ల వ్యవహారం వెలుగుచూసింది. జయచంద్రారెడ్డి సర్వీస్‌లో చేరిన తరువాత ఇప్పటి వరకు నాలుగైదు సార్లు సస్పెండ్ అయినట్లు తెలిసింది.



పాలీ హౌస్, షేడ్ నెట్‌లే కీలకం

ఉద్యానవన శాఖలో పాలీ హౌస్, షేడ్ నెట్‌లే కీలకంగా ఉన్నాయి. పాలీ హౌస్‌కు రూ.18 - 36 లక్షల వరకు ఖర్చు అవుతుంది. దీనిలో రైతుకు 50 శాతం రూ.9 - 18 లక్షలు సబ్సిడీగా ఇస్తారు. ఎకరం విస్తీర్ణంలో పాలీ హౌస్ ఏర్పాటు చేస్తే సుమారు 15 - 20 ఏళ్ల వరకు ఇబ్బందులు ఉండవు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణంను తగ్గించి ఉద్యాన పంటలను పెంచాలని ప్రతిపాదించింది. రైతులు వాణిజ్య పంటల మోజులో సంప్రదాయ పంటలను విస్మరిస్తున్నారు. పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇచ్చి రైతులను ఉద్యాన పంటల వైపు మరల్చడానికి ఈ పథకాలను ప్రవేశపెట్టారు. పాలీ హౌస్, షేడ్ నెట్, యంత్ర పరికరాలకు రైతుల నుంచి దరఖాస్తులు వచ్చిన వెంటనే పది శాతం కమీషన్ తేలితేనే ఆ ఫైల్ ముందుకు కదులుతుంది. క్షేత్ర స్థాయిలో ఉద్యానవన శాఖ అధికారులు పది శాతం పూర్తి చేయకపోతే వారిపై వేధింపులు తప్పడం లేదు.

పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలి

జిల్లాలో ఉద్యానవన శాఖ పరిధిలో వివిధ సబ్సిడీ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ కోనా శశిధర్ బుధవారం రాత్రి ఆదేశించారు. ఇన్‌చార్జ్ డీడీగా ఉనీఓంనీ నీడీ పద్మావతిని నియమించారు. ఆమె గతంలో ఈ శాఖలో ఏడీగా పని చేశారు. పద్మావతి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

నేడు కేఎల్‌యూకు సీఎం రాక

తాడేపల్లి: వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న సదస్సు ముగింపు కార్యక్రమానికి గురువారం ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఉదయం 9-30 గంటలకు సీఎం కేఎల్ యూనివర్సిటీకి విచ్చేస్తారని యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం వినూత్న ఆలోచనలతో మారుమూల గ్రామీణ ప్రాంతాలను శక్తిమంతం చేసే లక్ష్యంతో కేఎల్‌యూలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, కేఎల్ యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఆచార్యులు, ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరమ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ సాల్మన్ డార్విన్, వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తారు. ఈ సందర్భంగా బుధవారం బందోబస్తు ఏర్పాట్లను అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు, పలువురు పోలీసు అధికారులు నార్త్ జోన్ డీఎస్పీ రామాంజనేయులు, సీఐ మధుసూదనరావు, ఎస్ఐ ప్రతాప్ తదితరులు పర్యవేక్షించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు, తాడేపల్లి తహసీల్దారు పద్మనాభుడు... కేఎల్‌యూ వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, ఇతర అధ్యాపకులతో సీఎం కార్యక్రమం విషయమై ఏర్పాట్లను పర్యవేక్షించారు.



బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు

స్వచ్ఛందంగా భూములిచ్చాం

● రాజధాని అభివృద్ధి శరవేగంగా జరగాలి
● ప్రపంచబ్యాంక్ ప్రతినిధులకు రైతుల విన్నపం

తుళ్ళూరు: రాజధానికి స్వచ్ఛందంగా భూములిచ్చామని, అభివృద్ధి శరవేగంగా జరగాలని బుధవారం సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాపులో వెంకటపాలెం రైతులు కోరారు. వరద నియంత్రణ చర్యలు, అమరావతి రాజధాని నగరంలో ప్రపంచబ్యాంక్ ఆర్థిక సహకారంతో, రోడ్లు వరద నియంత్రణ ప్రాజెక్టు అమలు చర్యలు వల్ల ప్రభావితమయ్యే ప్రజల నుంచి అభిప్రాయ సేకరణకు సూచనలు, సలహాలు స్వీకరణకు సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో రెండు రోజులు వర్క్‌షాపులు నిర్వహించారు. బుధవారం వెంకటపాలెంలో నిర్వహించిన వర్క్‌షాపులో రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. ప్రపంచబ్యాంక్ నిధులను త్వరగా విడుదల చేయాలని కోరారు. సీఆర్‌డీఏలో రైతులకు ఎక్కువ ప్రాతినిధ్యం కలగాలనే భావన రైతుల నుంచి వినిపించింది. సిటిజన్ కమిటీలో రైతులకు అగ్రపీఠం వేయాలనే వినతులు వచ్చాయి. గ్రామ కంఠాల సమస్యలు పరిష్కారించాలని సూచించారు. రోడ్ల వల్ల ప్రభావితమయ్యే వారికి వెంటనే న్యాయం చేయాలని సూచించారు. రాజధానిలో రోడ్ల నిర్మాణం, పర్యావరణ ప్రభావ అంచనా- పర్యావరణ నిర్వాహక ప్రణాళిక, వరద నియంత్రణ పనుల ప్రభావిత పునరావాస పాలసీల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. ఆయా అంశాలను తెలుగులో ముద్రించి రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు నలుగురు, సీఆర్‌డీఏ లాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు, స్ట్రాటజీ డైరెక్టర్ జీఎస్‌ఆర్కే శాస్త్రి, కాంపిటెంటు అథారిటీలు పాల్గొన్నారు.



వెంకటపాలెం వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న స్ట్రాటజీ డైరెక్టర్ శాస్త్రి

జడ్పీ చైర్‌పర్సన్ జోక్యం

● ఉపాధ్యాయ పదోన్నతుల ప్యానల్ లిస్టులో పేరు చేర్చాలని ఒత్తిడి
● నిరాకరించిన అధికారులు, సంఘాలు ● జడ్పీలో కౌన్సెలింగ్ నిర్వహించవద్దంటూ హుకుం
● పరీక్షా భవన్‌కు మారిన కౌన్సెలింగ్ ● డీఈవో పూల్ ఉపాధ్యాయులకు పోస్టింగ్స్
● స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు బ్రేక్ ● నేడు జడ్పీలోనే ఎస్‌ఏలకు కౌన్సెలింగ్ : కలెక్టర్ ఆదేశం


పరీక్షా భవన్‌లో ధర్నాచేస్తున్న ఉపాధ్యాయులు, సంఘాల నేతలు

గుంటూరు(విద్య): ఉపాధ్యాయుల పదోన్నతుల సందర్భంగా బుధవారం సాయంత్రం జిల్లాపరిషత్‌లో హైడ్రామా నడిచింది. పదోన్నతుల ప్యానల్‌లో తమకు అనుకూలమైన ఉపాధ్యాయుడి పేరు చేర్చాలంటూ జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్ పట్టుపట్టడం.. అందుకు సంఘాలు, అధికారులు నిరాకరించడంతో అసలు కౌన్సెలింగ్ జడ్పీలో జరపవద్దంటూ ఆమె హుకుం జారీచేడం తదితర పరిణామాలపై ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. ఇటీవల నిర్వహించిన బదిలీల కౌన్సెలింగ్‌లో అనేకమంది ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఇవ్వలేదు. వారిని డీఈవో పూల్‌లో ఉంచారు. బుధవారం వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇవ్వడంతోపాటు అర్హులైన స్కూల్ అసిస్టెంట్స్‌కు పదోన్నతి ఇవ్వాలని విద్యాశాఖ జడ్పీలో కౌన్సెలింగ్ నిర్వహించాలని రంగం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో పిడుగురాళ్ళలో పనిచేసే అలీంబాషా అనే ఉపాధ్యాయుడి పేరుకూడా పదోన్నతుల ప్యానల్‌లో చేర్చాలని జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్ అధికారులను కోరారు. ఇప్పటికే ప్యానల్ లిస్టు తయారైందని, కొత్తగా ఎవరి పేర్లు ఇందులో చేర్చడం వీలుకాదని అధికారులు, సంఘాల నాయకులు ఆమెకు చెప్పారు. అయితే ఆమె మాత్రం ప్యానల్‌లో తాను సూచించిన ఉపాధ్యాయుడి పేరు చేర్చాల్సిందేనని పట్టుబట్టారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అధికారులు, సంఘాలు ససేమిరా అనడంతో కౌన్సెలింగ్ జడ్పీలో నిర్వహించ వద్దని హుకుం జారీ చేశారు. దీంతో కౌన్సెలింగ్‌ను హుటాహుటిన పాత బస్టాండు వద్ద ఉన్న పరీక్షాభవన్‌కు మార్చారు. అక్కడ డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహించారు. స్కూల్ అసిస్టెంట్స్ పదోన్నతులు నిలిచిపోవడంతో సంఘాలు ఆందోళన చేశాయి. అనంతరం డీఈవో జడ్పీలో జరిగిన విషయం కలెక్టర్ కోన శశిధర్‌కు వివరించారు. ఆయన జేసీ-2 ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు, విద్యాశాఖ అధికారులతో చర్చలు జరిపి తాత్కాలికంగా స్కూల్ అసిస్టెంట్స్ కౌన్సెలింగ్ నిలిపివేశారు. గురువారం సాయంత్రం జడ్పీలోనే స్కూల్ అసిస్టెంట్ కౌన్సెలింగ్ నిర్వహించాలని కలెక్టర్ కోన శశిధర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

అనర్హులను ప్యానల్ లిస్టులో ఎలా చేరుస్తారు

పదోన్నతులకు అర్హత లేనివారని ప్యానల్ లిస్టులో చేర్చమని ఒత్తిడి చేయడం తగదని, ఈ విషయం జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్‌కు స్పష్టంగా వివరించామని జాక్టో కో చైర్మన్, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ జోసఫ్‌సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు చెప్పిన మాటలు విని జడ్పీ చైర్‌పర్సన్ ఇలా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. సదరు ఉపాధ్యాయుడు నిబంధనల ప్రకారం పదోన్నతికి అర్హుడు కాదని ఆయన స్పష్టంచేశారు.

1న 'చలో విజయవాడ'

ఏఎన్‌యూ: రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులను పాతపెన్షన్ విధానంలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న తలపెట్టిన చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.వెంకటప్పారెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. ధర్నా కార్యక్రమానికి యూనివర్సిటీ ఎంప్లాయీస్ యూనియన్ మద్దతు తెలిపినట్లు చెప్పారు.

నేడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌కు ప్రయత్నం

ఏఎన్‌యూ: స్కేటింగ్‌లో రాణిస్తున్న దేవీశ్రీప్రసాద్ గురువారం గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ప్రయత్నంలోభాగంగా ప్రదర్శనలు ఇవ్వనున్నాడు. ఈ మేరకు వర్సిటీ వద్ద ఉన్న రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రదర్శన ప్రారంభం కానుంది. మొత్తం 4 సాహస కృత్యాలు చేపట్టనున్నాడు. ప్రపంచ రికార్డును తిరగ రాసేందుకు రోలర్ స్కేటింగ్‌ను దేవీశ్రీప్రసాద్ ఎంచుకున్నాడు.

తీపికబురు

● జేఎన్‌టీయూకేకి నరసరావుపేటలో 86.73 ఎకరాల కేటాయింపు
● ఐటీఐ, కేంద్రీయ విద్యాలయకు కూడా భూములు
● ప్రతిపాదనలు నివేదించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశాలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామంలో జేఎన్‌టీయూకే నిర్మాణానికి మార్గం సుగమమైంది. గతంలో పారిశ్రామికవాడ నిర్మాణానికి ప్రతిపాదించిన సర్వే నెంబర్ 283/బీ/1ఏలో భూమిని ప్రతిష్టాత్మకమైన జేఎన్‌టీయూకేకి బదలాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌ని ప్రభుత్వం ఆదేశించింది. దీంతోపాటు కేంద్రీయ విద్యాలయ, మైనార్టీ బాలుర కోసం ఐటీఐ నిర్మాణాలకు భూములను కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా సూచించింది. ఈ మూడు సంస్థల నిర్మాణంతో నరసరావుపేట విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

గతంలో పారిశ్రామికవాడను నెలకొల్పేందుకు కాకాని గ్రామంలో ఏపీఐఐసీకి అడ్వాన్స్ పొజిషన్ ఇచ్చారు. మొత్తం 108.16 ఎకరాల్లో దీనిని ప్రతిపాదించారు. అయితే ఇది పూర్తిస్థాయిలో మెటీరియలైజేషన్ జరగలేదు. అయితే గతేడాది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోటప్పకొండ పర్యటనకు వచ్చిన సందర్భంలో జేఎన్‌టీయూకేని కాకానిలోనే నిర్మిస్తామని హామీఇచ్చారు. మరోవైపు జేఎన్‌టీయూకే నుంచి కలెక్టర్‌కు దరఖాస్తు అందింది. నూతన ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు తమకు 86.73 ఎకరాల భూమిని కేటాయించాలని ఆ సంస్థ రిజిస్ట్రార్ కోరారు.

సీఎం ఇచ్చిన హామీ మేరకు ఏపీఐఐసీకి కేటాయించిన భూములను రద్దు చేస్తూ జేఎన్‌టీయూకేకి అవసరమైన భూమిని ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. అలానే ఐటీఐ మైనార్టీ బాలురకు 4.72ఎకరాలు, కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి 10.55ఎకరాల భూమిని మంజూరు చేసింది. వీటికి సంబంధించి భూకేటాయింపు ప్రతిపాదనలను తక్షణమే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్‌ని ఆదేశించింది. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా భూపరిపాలనశాఖ ముఖ్య కమిషనర్‌ని రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.

భూమికి సంబంధించిన అంశం ఎట్టకేలకు ఏడాది తర్వాత క్లియర్ కావడంతో త్వరలోనే మూడు విద్యాసంస్థల నిర్మాణాలు ప్రారంభం అవుతాయని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. జేఎన్‌టీయూకే నూతన ఇంజనీరింగ్ కళాశాలనిర్మిస్తే ఈప్రాంతంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ఇతర ప్రాంతాలకు ఉన్నత చదువులు కోసం పల్నాడు విద్యార్థులు వెళ్లాల్సిన అవసరం ఉండదు. జేఎన్‌టీయూకే ఇంజనీరింగ్ కాలేజ్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ ప్రాంత ప్రజలకు లభిస్తాయి. అలానే కేంద్రీయ విద్యాలయ వల్ల పేద ప్రజల పిల్లలు సీబీఎస్ఈ కరిక్యులమ్‌లో విద్యనభ్యసించే అవకాశం లభిస్తుంది.



మారదా లోకం ?

- అద్దె ఇంట్లో చస్తే శవానికి అనుమతి లేదు
- రోగగ్రస్తులు ఉంటే ఖాళీ చేయాలంటూ ఒత్తిడి
- మంటగలుస్తున్న మానవత్వం

చిలకలూరిపేట అర్బన్ : పట్టణంలోని సుబ్బయ్యతోటలో నివాసం ఉంటున్న ఒక వ్యక్తి గణపవరంలోని ఓ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడు. భార్య, పిల్లలు ఇక్కడనే అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఆయన రోడ్డు ప్రమాదంలో చనిపోతే



మృతదేహాన్ని ఇంటి లోపలికి తీసుకెళ్లకూడదని, బయటే ఉంచాలని ఇంటి యజమాని గొడవపడ్డారు. చేసేదేమీలేక మృతదేహాన్ని ఆ కుటుంబ సభ్యులు బయటు ఉంచారు. కొన్నాళ్ల కిందట గుంటూరు సమీపంలోని ఓ గ్రామంలో కూడా ఇదే ఘటన చేసుకుంది. అద్దె ఇంట్లో ఉన్న రైతు ఆకస్మికంగా చనిపోయారు. యజమానులు వచ్చి శవాన్ని ఇంటిబయటే ఉంచాలని గొడవకు దిగారు. శవాన్ని బయట పెట్టించేంతవరకు వారు పంతం వీడలేదు.

ఇది ఏ ఒక్కరి సమస్య కాదు. అద్దె ఇళ్లలో ఉండేవారి అందరి సమస్య. చాలామంది అద్దెకు ఉండే వారి కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఆ మృతదేహాన్ని ఇంటి ఆవరణకు కూడా ఇంటి యజమాని తీసుకుని రానివ్వడం లేదు. కుటుంబంలో ఎవరైనా అనారోగ్యంతో ఉంటే.. వెంటనే ఇంటిని ఖాళీచేయాలని యజమాని ఆదేశిస్తున్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడైనా ఇదే తంతు. యజమానులు చాలా కచ్చితంగా మృతదేహాన్ని ఇంటికి తీసుకురావద్దని చెబుతున్నారు. ఇలా వ్యవరించే వారిలో బాగా చదువుకున్నవారే అధికంగా ఉం టున్నారు. కొంచెం చదువురాని వారైతే మానవీయంగా ఆలోచిస్తున్నారు. చదువుకున్నవారు మాత్రం మానవత్వాన్ని మంట కలుపుతున్నారు. బయటకు ఎన్ని చెప్పినా లోపల మాత్రం మూఢనమ్మకాలతో ఉంటున్నారు.

అమ్మో..శవమా..

సమాజం వేగవంతంగా అభివృద్ధి చెందుతోంది. నగరాలు, పట్టణాల్లో నివశించేవారి సంఖ్య పెరుగుతోంది. 33 శాతం మంది పైగా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. స్మార్ట్ ఫోన్ల కాలంలోనూ మానవత్వం మంటగలుస్తుండడం గమనార్హం! అద్దె ఇళ్లలో నివసించేవారు కుటుంబంలో ఎవరైనా మరణిస్తే నరకాన్ని మందే చవిచూడాల్సివస్తుంది. చాలాచోట్ల ఇంట్లో మృతదేహాన్ని పెట్టేందుకు యజమానులు ఒప్పుకోవడం లేదు. అదే సమయంలో మృతదేహాన్ని ఎక్కడికైనా తీసుకెళ్లాలన్నా బేరాలు మొదలవుతున్నాయి. అంబులెన్స్ దగ్గర నుంచి శ్మశానం చేరేవరకు అమ్మో శవమో.. అంటూ భారీగా డబ్బులు డిమాండ్ చేసేవారే. అంబులెన్స్, ప్రభుత్వ వాహనాల నుంచి అందరూ డబ్బులు డిమాండ్ చేసేవారే. పవిత్ర కార్యాన్ని ఎలా చేయాలో దిక్కుతోచని స్థితిలో ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. ఇది మానవత్వానికి సంబంధించిన పెద్ద సమస్య.



చట్టం ఏం చెబుతోంది?

యజమానులు ప్రతి నెల అద్దె వసూలు చేస్తారు. శుభకార్యాలు, విందు వినోదాలైతే సంతోషంగా పాల్గొంటారు. అదే ఇంట్లో మొన్నటివరకు మనతోపాటే గడిపిన వ్యక్తి మృతి చెందితే గడప లోపలకు కూడా రానివ్వరు. అలా రానివ్వకుండా అడ్డుకునే హక్కు చట్టం కల్పించలేదు. జీవించడానికి ఎలాంటి స్వేచ్ఛ ఉందో మరణానంతరం మృతదేహానికి ఆచారాల ప్రకారం చివరి కర్మలు చేసుకోవచ్చని చట్టం చెబుతోంది.

- ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ లీజ్ రెంట్ ఎవిక్షన్ కంట్రోల్ యాక్ట్ 196 ప్రకారం అద్దెదారులకు కొన్ని హక్కుల్ని చట్టం కల్పించింది. ఇందులో జీవించే, మరణానంతరం కర్మలకు సంబంధించిన హక్కులు ఉన్నాయి.
- ఇంటి యజమానితో సమానమైన హక్కుల్ని ఆ భవనం అద్దెదారులు కలిగి ఉంటారు. తాను నివసించే భవనంలో యజమానికి ఎలాంటి వసతులు, స్వేచ్ఛ ఉంటుందో అదే అద్దెదారులకు వర్తిస్తుంది.
- అద్దెదారులు కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే ఇంటిలోకి రానివ్వకుండా అడ్డుకునే అధికారం యజమానికి లేదని న్యాయనిపుణులు చెబుతున్నారు.
- అద్దె ఇంట్లోనివారు ఎవరైనా చనిపోతే చుట్టుపక్కల నివసించేవారి సహకారంతో ఆచారాల ప్రకారం కర్మలు చేసుకోవచ్చునని చట్టం చెబుతోంది. ఇంటియజమాని అడ్డుకుంటే హక్కుల్ని కాలరాసినట్టే. అలా ఎవరైనా చేస్తే హక్కుల ఉల్లంఘన జరిగిందని రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు.

మమకారం కరువు

అనురాగం పంచేది అమ్మ.. జీవితం నేర్పేది నాన్న... ఒకరు వెన్నముద్దలందిస్తే మరొకరు వెన్నుదన్నుగా నిలబడి బిడ్డల భవితకు బాటవేస్తారు.. కొవ్వొత్తిలా కరుగుతూ పిల్లల జీవితాల్లో వెలుగు నింపుతారు. బిడ్డల్ని బరువనుకోకుండా ఎత్తుకుని తిరుగుతారు. కానీ ఇప్పుడు వారే ఆ బిడ్డలకు బరువవుతున్నారు. చిన్నతనంలో ఏదైనా ఆపదొస్తే అమ్మా అని.. దెబ్బతగిలితే అబ్బా అని అంటాం.. పెద్దయ్యాక కొందరు అమ్మను కనిపెట్టుకుని ఉండాలంటే అమ్మో అని.. నాన్నను పోషించాలంటే బాబోయ్ అంటున్నారు. కనిపెంచిన వారిని కనిపించనంత దూరంగా ఉంచుతున్నారు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిందిపోయి పెద్దల కళ్లలో నీళ్లు నింపుతున్నారు.



● కనిపెంచిన వారే.. కాని వారవుతున్నారు..! ● ఎత్తుకుని తిరిగినవారే బరువయ్యారా..? ● వృద్ధాప్యంలో తల్లిదండ్రులను వదిలేస్తే కటకటాలే

గుంటూరు (నల్లచెరువు) : పింఛన్ సొమ్ము తెస్తేనే ఇంటికి రమ్మని చెప్పే కొడుకులు, అనారోగ్యంతో బాధపడుతున్న తల్లిని పట్టించుకోని కొడుకులు, ఆస్తిని రాయించుకుని చిల్లిగవ్వ ఇవ్వకుడా ఇబ్బందులు పెట్టే పుత్రరత్నాలు, ఎప్పుడు మా దగ్గరే పడి ఉంటావా...? నెలకో కొడుకు దగ్గర ఉండొచ్చుగా అనే కోడళ్ల చీదరింపులు.. ఇలాంటి అవమానాలెన్నో నిత్యం ఎదుర్కొంటూ న్యాయం కోసం పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగే బాధితుల సంఖ్య ఇటీవల కాలంలో తరుచూ చోటు చేసుకుంటుండడం గమనార్హం! ఆస్తిని తీసుకుని తమను నడిరోడ్డున వదిలేశారంటూ వృద్ధాప్యంలో విలవిలలాడే తల్లిదండ్రుల సంఖ్య పెరిగిపోతుంది. ఇలాంటి వారి కోసం అనేక చట్టాలున్నాయి. వాటిని పక్కాగా అమలుచేస్తే మలివయసులో ఉన్న తల్లిదండ్రులకు న్యాయం చేసినట్లే.

మానవత్వం మరిచి..

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కొడుకులు చాలావరకు దూరంగా ఉంచు తున్నారు. జన్మనిచ్చిన వారికి పట్టెడన్నం పెట్టడానికి చేతులు రావడం లేదు. కన్నబిడ్డలే బరువుగా భావిస్తున్నారు. అవసాన నదశలో అక్కున చేర్చుకోవాల్సిన హృదయాలు పాషాణమవుతున్నాయి. అప్యాయత కురిపించాల్సిన సమయంలో మానవత్వం మరిచి తల్లిదండ్రులను వీధిన పడేస్తున్నారు. దీంతో ఆ పండుటాకులు ఆసరా కోసం విలవిలలాడుతున్నాయి.

కోడళ్ల ఈసడింపులు

పెద్దలు మన జాతి సంపద అని గ్రహించాలి. వారి అనుభవాలు ముందుతరాల వారికి అమూల్యమైన పాఠాలు. వయసు మీద పడిన ఈ పెద్దలు నేడు ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితిలు తరిగిపోతున్నాయి. దాన్ని కల్పించాలి. సమాజంలో నైతిక విలువలు పతనమై వృద్ధులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. కడుపున పుట్టినవారే కన్నెరజేస్తుంటే ఇక కోడళ్ల ఈసడింపులు, వేధింపులు వృద్ధాప్యంలో వారిని మరింత కుంగదీస్తున్నాయి. వర్తమాన సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఎప్పుడు వదలిపోతారా అని ఎదురు చూస్తున్న పరిస్థితులు తరుచూ చోటుచేసుకుంటున్నాయి.

పెద్దల సంరక్షణకు చట్టాలున్నాయి...

పేగు తెంచుకు పుట్టిన సంతానం బంధువుల నిరాదరణకు గురవుతున్న మలివయసు తల్లిదండ్రుల కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో తల్లిదండ్రుల, వృద్ధుల సంక్షేమ, సంరక్షణ (ది మెయింటెనెన్స్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్) చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం తల్లిదండ్రులకు బాసటగా నిలుస్తుంది.



ఎవరికి ఫిర్యాదు చేయవచ్చు...

బాధితులు తమకు తాముగా ఫిర్యాదు చేయవచ్చు. లేకుంటే తమకు తెలిసిన వ్యక్తుల ద్వారా, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఫిర్యాదు చేయించవచ్చు. కన్నబిడ్డల వల్ల తమకు జరుగుతున్న అన్యాయాన్ని ట్రిబ్యునల్‌కు తీసుకువెళితే సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేస్తారు. ఎవరైనా ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా తల్లిదండ్రులను ఆదరించకుండా నిర్లక్ష్యంచేస్తే సెక్షన్-25 ప్రకారం మూడు మాసాల జైలు, రూ. 5వేల జరిమానా లేకుంటే రెండూ విధిస్తారు. పోషిస్తావని నమ్మించి తల్లిదండ్రుల ఆస్తులను బదిలీ చేయించుకుని తరువాత వారిని విస్మరిస్తే ఆ ఆస్తికి సంబంధించిన దస్తావేజులు రద్దవుతాయి.





పిల్లలూ ఇలా చేసి చూడండి...!

- పోటీప్రపంచంలో ఎంత ఒత్తిడిలో ఉన్నా జీవితాన్ని ప్రసాదించిన తల్లిదండ్రుల గురించి కొంతైనా శ్రద్ధతీసుకోవాలి. వారికి కనీస వసతులు కల్పించి ఆరోగ్యవంతమైన జీవితం ప్రసాదించాలి.
- ఉద్యోగ విరమణ పొందిన తరువాత వారికొచ్చే ఆర్థిక ప్రయోజనాలపై వారికే పూర్తి స్వతంత్ర్యం ఇవ్వాలి.
- పెద్ద వారి మాటలు, చేతలు కొంత చాదస్తంగా కనిపించినా అందులో ఎంతో కొంత ముందు జాగ్రత్త ఇమిడి ఉంటుంది. వారి సూచనలను ఆసాంతం విని నచ్చజెప్పే ప్రయత్నం చేయాలి.
- ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్దలపై దాడులకు దిగడం, వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం మంచిది కాదు.
- అందరి జీవితాల్లో వేగం, హడావిడి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఇంట్లో పెద్దలను అనుకూలంగా మల్చుకోవాలి.
- పెద్దలయినా, పిల్లలయినా ప్రతి విషయానికి పంతాలు, పట్టింపులకు పోకుండా సంయమనం పాటించాలి.

పెద్దలూ ఈ విషయాలు గుర్తుంచుకోండి...?

- తమ పిల్లలు తమంత అయ్యారని ముందు గ్రహించాలి. వారికి ఆలోచించే శక్తి ఉందని గమనించాలి. కొంత స్వేచ్ఛను కొడుకు, కోడలుకు ఇవ్వాలి. ప్రతి విషయంలో తలదూర్చకూడదు. కొడుకు దారి తప్పుతుంటే తగిన సూచనలు ఇవ్వాలి. అంతేకాని నిబంధనలు పెట్టకూడదు. 40, 50 ఏళ్లు వచ్చినా కొడుకు తన మాటే వినాలనే మంకు పట్టు ఉండకూడదు. భరించేస్థాయి కొడుకు, కోడలు కోల్పోతే గొడవులు అవుతాయి.
- పరాయి ఇంటి నుంచి వచ్చిన కోడలు ఇంట్లో వారితో, అక్కడి వాతావరణంతో కలసిపోవాలంటే కొంత సమయం పడుతుంది. ఆ సమయంలోనే కోడలిని కూతురిలా చూసుకోవాలి. అప్పుడే సమస్యలు ఉత్పన్నం కావు. కోడలి సమస్యలు పట్టించుకోకుండా అత్తలు పెత్తనం చేస్తుంటారు. దీంతో ఇంట్లో సమస్యలు తీవ్రరూపం దాల్చి అటు కొడుకు, కోడలికి ఇటు వృద్ధులైన తల్లిదండ్రులకు వేదన మిగులుస్తుంది.
- కొందరు మరీ పట్టుదలతో ఉంటారు. కుటుంబంలో ఒకరి వైపు మొగ్గుచూపుతారు. వారి పిల్లలంటేనే ప్రేమగా చూస్తారు. ఇలాంటి సందర్భంలో మరో కొడుకు, కోడలికి ఆగ్రహం వస్తుంది. అక్కడి నుంచి గొడవలు మొదలవుతాయి. కాలానికి అనుగుణంగా మారాలి. అందర్నీ సమానంగా చూసేందుకు ప్రయత్నించాలి.



ఏదీ చేయూత ?

దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రకటించిన ప్రతి నెల పెన్షన్ పథకం నేటికీ అమలుకు నోచుకోలేదు. పింఛన్ మంజూరుకు సంబంధించి ఇప్పటికీ మార్గదర్శకాలు విడుదల కాలేదు. చంద్రన్న బీమా యోజన పోర్టల్ ద్వారా పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. నేటికీ ఆ పోర్టల్‌లో సంబంధిత సమాచారం లభ్యం కావడం లేదు. వైద్య ఆరోగ్య శాఖ, కార్మిక శాఖ సంయుక్తంగా పెన్షన్ మంజూరు ప్రక్రియ నిర్వహించాలని నిర్దేశించినా ఇప్పటివరకు స్పష్టత రాలేదు. కిడ్నీరోగులకు నెలకు రూ.2500 పెన్షన్ కింద చెల్లిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో జీవో జారీచేసి నెల దాటుతున్నా అమలుకు నోచుకోకపోవడం గమనార్హం!

గుంటూరు (మెడికల్): జిల్లాలో దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ప్రతి నెల పెన్షన్ పథకం ఆచరణలో నేటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వాస్పత్రుల్లో డయాలసిస్ సేవలు పొందుతున్న కిడ్నీ రోగులకు ప్రతి నెల రూ.2500 పెన్షన్ మంజూరు చేస్తామని ప్రభుత్వం గత నెలలో ప్రకటించినా నేటికీ దానికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల కాలేదు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో పెద్ద సంఖ్యలో కిడ్నీ రోగులు ఉండటంతో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కిడ్నీ రోగులకు సాంత్వన కలిగించే నిర్ణయం తీసుకున్నారు. స్టేజ్ 3, 4, 5 దశలో ఉండి ప్రభుత్వాస్పత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న దీర్ఘకాలిక కిడ్నీరోగులకు (సీకేడీ) నెలకు రూ.2500 పెన్షన్ అందజేస్తామని ముఖ్యమంత్రి గత నెలలో ప్రకటించారు. ఈ మేరకు జూలై 20న జీవో నెంబరు: 418 జారీ అయ్యింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రోగులను పరీక్షించి కిడ్నీవ్యాధులతో బాధపడుతున్నట్లు నిర్ధారించడంతో పాటు పెన్షన్‌కు సిఫార్సు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. దాంతోపాటు పెన్షన్ పథకానికి కార్మిక శాఖకు చెందిన చంద్రన్న బీమా యోచన పథకం పోర్టల్ ద్వారా దరఖాస్తు చేయించాలని సూచించింది. వైద్య ఆరోగ్య, కార్మిక శాఖలు సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించింది.

గుంటూరు, తెనాలిలో డయాలసిస్...

జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద గుంటూరు ప్రభుత్వాస్పత్రి, తెనాలిలోని ఏపీ వైద్యవిధాన పరిషత్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నారు. సుమారు 500మంది వరకు రోగులు తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. గుంటూరు జీజీహెచ్‌లో నెఫ్రోప్లస్ సంస్థ ఆధ్వర్యంలో 20 పడకలతో యూనిట్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకంలో లబ్ధిదారులు కానీ వారికీ ప్రభుత్వాస్పత్రి నెఫ్రాలజీ విభాగంలో ఉచితంగా డయాలసిస్ వైద్యసేవలు లభిస్తాయి. ఎనిమిదేళ్లుగా జీజీహెచ్‌లో రక్తశుద్ధి సేవలు లభిస్తున్నాయి. ప్రైవేటు వైద్యశాలల్లో కూడా డయాలసిస్ చికిత్సలపై రోగులు ఉన్నారు. కేవలం ప్రభుత్వాస్పత్రుల్లో డయాలసిస్ చికిత్సలు పొందే కిడ్నీరోగులకు మాత్రమే పెన్షన్ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో పెన్షన్ నగదు కోసం ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్సలు పొందే రోగులు సైతం జీజీహెచ్‌కు వస్తున్నారు. దీంతో రోగుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. గతంలో చికిత్సలు చేయించకుండా వదిలేసిన రోగులను సైతం కుటుంబ సభ్యులు పెన్షన్ కోసం డయాలసిస్ కోసం తెస్తున్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి.

పథకం అమలుకు మార్గదర్శకాలు ఏవీ ?

కిడ్నీ రోగులకు పెన్షన్ అందించేందుకు సీఎం ప్రకటన చేసినా అమలుకు నోచుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జీవో జారీచేసి 35 రోజులవుతున్నా నేటివరకు మార్గదర్శకాలు జారీ కాలేదు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు ఎటువంటి సమాచారం అందలేదు. చంద్రన్న బీమా యోజన పథకం పోర్టల్ ద్వారా దరఖాస్తు చేయించాలని పేర్కొన్నప్పటికీ ఆ పోర్టల్‌లో సంబంధిత సమాచారమేదీ అందుబాటులో లేదు. దరఖాస్తు చేయడానికి వీలుగా పోర్టల్‌లో సాంకేతిక మార్పులేవీ చేయలేదు.

వైద్యఖర్చులు భరించలేకపోతున్న రోగులు

కిడ్నీ రోగులకు ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగానే డయాలసిస్ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ ఇతరత్రా ఖర్చు అధికంగానే ఉంటుంది. రోగుల్లో రక్తహీనత అధికంగా ఉంటుంది. డయాలసిస్ కాకుండానే ఇతరత్రా మందుల కోసం నెలకు రూ.10వేల వరకు ఖర్చుచేయాల్సి వస్తోంది. ఆసుపత్రులకు రాకపోకలు సాగించడానికి, భోజనాలకు, వసతికి మరింత ఖర్చు అవుతుంది. ఇదంతా పేద, మధ్య తరగతి వర్గాల వారికి మోయలేని ఆర్థికభారంగా పరిణమిస్తోంది. ఆ రకంగా చూస్తే సీఎం ప్రకటించిన పెన్షన్ స్వల్ప మొత్తమేనని, రోగులకు అది ఏవిధంగాను సరిపోదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. కాకపోతే బస్సు చార్జీలు, భోజన ఖర్చులకు పెన్షన్ నగదు ఉపయోగపడుతుందనే ఆశతో అనేక మంది నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే పెన్షన్ పంపిణీకి మార్గదర్శకాలను జారీచేయాలని పలువురు కోరుతున్నారు. వేగవంతంగా పథకం అమలు చేసి బాధిత రోగులకు సత్వరమే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యవర్గాలు కూడా విజ్ఞప్తిచేస్తున్నాయి.



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటి పైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలం లోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం

2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్

3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్

4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం

5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్

6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్

7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ

8. పేపర్ మీద వేలిముద్రలను కనుగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిన్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు

9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు

10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం

11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2

12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్

13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) ఆంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్

14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్

15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్

16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ

17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్

18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా

19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు

20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది

21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది

23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కండెనగా మారడం వల్ల

24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం

25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి

26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు

27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే

28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్

29. ఘనీభవించిన సరస్సుల్లో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం

31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C

32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహకం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు

33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం

34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం

35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%

36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం

37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6

39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16

40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు

41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని

42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత

43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి

44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్

45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి 2) బి 3) సి 4) ఎ 5) డి 6) సి 7) సి 8) బి 9) ఎ 10) ఎ 11) ఎ 12) సి 13) ఎ 14) బి 15) సి 16) డి 17) సి 18) ఎ 19) సి 20) బి 21) ఎ 22) సి 23) బి 24) సి 25) డి 26) ఎ 27) డి 28) బి 29) బి 30) సి 31) ఎ 32) సి 33) ఎ 34) డి 35) ఎ 36) ఎ 37) డి 38) ఎ 39) ఎ 40) ఎ 41) డి 42) ఎ 43) సి 44) డి 45) సి

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.
విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజీలు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఏ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్ఒ, ఐఎన్‌జెఎస్ఒ, ఐఎన్‌పిహెచ్ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**
విభాగాలు: క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**
కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**
కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?

1. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచిందీ?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) పకియావో(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సన్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'సంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అస్సాం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) ఫై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా



11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డ్రెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూలల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన ఛైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

18. 'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్మృతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.వి.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అస్సాం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత?
ఎ) నటాషా బి) తోలాయ్
సి) రవీణ డి) లటిసియా



33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహాన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. 'జాట్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) డి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టులకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండీ/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబీబీఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబీబీఎస్ (జీడీఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నమ్మలేనంత ఆశ్చర్యంగా ఉంది



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఆర్చరీ రత్నం నగరానికి చేరుకుంది. అర్జున అవార్డు గ్రహీతకు నగర ప్రముఖుల అభినందనలు వెల్లువెత్తాయి. జాతీయ స్థాయిలో కాంపౌండ్ మహిళా గేమ్స్‌లో మొట్టమొదటిసారిగా అవార్డు అందుకున్న ఆమెకు ఎయిర్‌పోర్టు నుంచి భారీ ర్యాలీగా నగరానికి చేరుకున్న అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖ 'ఆంధ్రజ్యోతి'కి తన అభిప్రాయాలను, అనుభవాలను వివరించింది. ఆగస్టు 3న ఎంపికయినట్లు తెలిసేప్పటికి నేషనల్ క్యాంపులో ఉన్న తాను ఉబ్బితబ్బిబ్బయ్యానని చెప్పింది. నగరానికి చేరుకున్న తనకు ఇంతటి ఘన స్వాగతం లభించడం నమ్మలేకపోతున్నానని తెలిపింది.

? కాంపౌండ్ మహిళా విభాగంలో అవార్డు అందుకున్న మొట్టమొదటి మహిళగా ఎలా అనుభూతి చెందుతున్నారు?

! మెన్స్ విభాగంలో గతంలో ఒకరికి ఈ అవార్డు వచ్చింది. కానీ మహిళా విభాగంలో నేనే తొలి మహిళను. నమ్మలేనంత ఆశ్చర్యంగానూ తట్టుకోలేనంత ఆనందంగానూ ఉంది.

? ఆర్చరీ అనేది కాస్ట్లీ గేమ్ కదా! ఇబ్బందులేమైనా ఎదురయ్యాయా?

! ఇబ్బందులు లేకుండా ఎలా ఉంటాయి. నా తల్లిదండ్రులు ఆ కష్టాన్ని నాదాకా రానివ్వకుండా చూశారు. నా విజయం వెనుక వాళ్ల కృషి ఎక్కువగా ఉంది.

? విజయవాడలో ఆర్చరీ అంటే వినవచ్చే పేరు ఓల్గా ఆర్చరీ, మీరు అక్కడే నేర్చుకున్నారా?

! ఆ.. నేను కూడా ఓల్గా నుంచే శిక్షణ పొందాను. అక్కడి నుంచి బయటకు వచ్చిన తరువాత మెట్టుకు మెట్టు ఎదుగుదల ప్రారంభమైంది.

● ఆంధ్రజ్యోతితో జ్యోతిసురేఖ

? మొదట్లో స్విమ్మింగ్ క్రీడాకారిణిగా రాణిస్తూ ఆర్చరీ వైపు ఎలా వెళ్లారు?

! స్విమ్మింగ్‌కు అంతర్జాతీయ స్థాయిలో కోచ్‌లు విజయవాడలో అందుబాటులో లేరు. ఆ స్థాయి కోసం బెంగళూరు వెళ్లాల్సిందే. ఒంటరిగా అప్పట్లో పంపేందుకు తల్లిదండ్రులు ఇష్టపడలేదు. అనుకోని పరిస్థితుల్లో ఆర్చరీ ఎంచుకున్నాను.

? నూతన రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం ఎలా ఉందనుకుంటున్నారు?

! రాష్ట్రం విడివడి మూడేళ్లే అయింది, అయినా ముఖ్యమంత్రి చాలా బాగా అభివృద్ధి చేస్తున్నారు. క్రీడలకు కావాల్సిన సహకారం అందిస్తున్నారు. నార్త్ ఇండియాలో ప్రోత్సాహం బాగుంది. ఇపుడిపుడే మనవైపు ప్రోత్సాహం పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్చరీ ఆర్థిక సాయానికి సహకరించాలని కోరుకుంటున్నాను.

? భవిష్యత్ ప్రణాళికలేంటి?

! అక్టోబర్‌లో జరగబోయే వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ర్యాంకింగ్‌లో మరింత పెరగడానికి కృషి చేస్తున్నాను.

? ఆర్చరీతోపాటు విద్యను కూడా ఒడిసి పట్టుకుంటున్నారని విన్నాము?

! స్కూల్, కాలేజిల్లో నేను క్రీడల నిమిత్తం మిస్సైన తరగతులను ప్రత్యేక క్లాసుల పెట్టించి మరీ ప్రోత్సహించారు. ఆ సహకారమే నన్ను చదువులోనూ రాణించేలా చేసింది.

? క్రీడల్లో భవిష్యత్ తక్కువగా ఉంటుందని, మరే ఇతర కారణాల వల్ల మీ తల్లిదండ్రులు భయపడ్డ సందర్భాలు?

! వాళ్లు కేవలం నా క్రీడా భవిష్యత్ కోసమే విజయవాడ వచ్చారు, నన్ను తీసుకొచ్చారు. ఏ కష్టమైనా భరించేందుకు సిద్ధపడే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చారు.

పురావస్తు శాఖను ప్రక్షాళన చేయాలి

● యూనియన్ నేత రామచంద్రరావు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: పురావస్తుశాఖను పూర్తిగా ప్రక్షాళనం చేయాల్సిన అవసరం ఉందని, మ్యూజియంల నిర్వహణ సరిగా లేదని ఆల్ ఇండియా అర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పి.రామచంద్రరావు అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పురావస్తుశాఖలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. అమరావతి సర్కిల్‌కు ఒక ఉన్నతాధికారిని నియమించి విచారణ చేపడితే అన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. నాగార్జునకొండపై అవసరం లేకున్నా అక్కడ అధికారులు కొందరు పనిచేస్తున్నారన్నారు. అక్కడ పనిచేస్తున్న పది మంది క్యాజువల్ లేబర్‌ను కూడా వేరే ప్రాంతాలకు బదిలీ చేయవచ్చునని తెలిపారు. అమరావతి మ్యూజియంలోనూ అవసరానికి మించి క్యాజువల్ లేబర్ పనిచేస్తున్నారని అన్నారు. నవ్యాంధ్ర పురావస్తుశాఖకు ఒకరిని అధికారిగా నియమించారు. కనీసం మరో నలుగురు అధికారులు ఉండాల్సివుండగా ఢిల్లీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విజయవాడ విక్టోరియా మ్యూజియంలో తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు గాని, ఇక్కడ ఏమాత్రం వసతులు లేవని, ఇక్కడ పనిచేసే అధికారి కూడా అందుబాటులో ఉండడంలేదని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

రేషన్ కార్డుల పునరుద్ధరణ

● కృష్ణా జిల్లాలో 1637 కార్డులు..

● గుంటూరు జిల్లాలో 4823 కార్డుదారులకు లబ్ధి

● ఆరు సూత్రాల పరిశీలనలో వాహనాలు, పన్ను చెల్లించేవారి కార్డుల తొలగింపు

● ప్రజల అభ్యర్థన మేరకు ద్విచక్ర వాహనదారులకు ఊరట



ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఆరు పాయింట్ల పరిశీలన (సిక్స్ పాయింట్ వెరిఫికేషన్) ప్రక్రియలో భాగంగా అమరావతి రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తొలగించిన రేషన్ కార్డులను పునరుద్ధరిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ బుధవారం నిర్ణయం తీసుకుంది. కృష్ణా జిల్లాలో 1637 రేషన్‌కార్డులను, గుంటూరు జిల్లాలో 4823 రేషన్‌కార్డులను పునరుద్ధరించింది. కృష్ణాజిల్లాకు సంబంధించి మొత్తం 3824మంది కుటుంబ సభ్యులు, గుంటూరు జిల్లాకు సంబంధించి 12,027మంది కుటుంబ సభ్యులు చౌక డిపోల నుంచి యధావిధిగా నిత్యావసరాలను తీసుకునే వెసులుబాటును కల్పిస్తూ పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జి. రవిబాబు బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. రేషన్ కార్డులు కలిగిన వారు అర్హులో, కాదో నిర్ణయించటానికి ఆరు పాయింట్ల పరిశీలన నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆరు పాయింట్ల పరిశీలనలో ప్రధానంగా మరోపేరుతో ఏమైనా కార్డు ఉందా? ఆధార్ అనుసంధానమైందా లేదా? విద్యుత్ బిల్లు రూ. 1500 దాటుతోందా? రెండు గ్యాస్ సిలిండర్లు ఉన్నాయా? 1250 చదరపు గజాలకు పైగా స్థలం ఉందా ? నాలుగు చక్రాల వాహనం, ద్విచక్ర వాహనాలు ఉన్నాయా? అన్న అంశాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఆరు పాయింట్ల ఉల్లంఘనలు ఉంటే అలాంటి కార్డులను తొలగించారు. కార్డుదారుల అభ్యర్థన మేరకు రాష్ట్రప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించింది. నాలుగు చక్రాల వాహనం ఉన్నవారిని కాకుండా ద్విచక్రవాహనాలు ఉన్న వారికి మాత్రం మినహాయింపు నిస్తూ ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 6460 కార్డుదారులు సెప్టెంబర్ నెల నుంచి చౌక దుకాణాలలో సరుకులు తీసుకోవచ్చు. ప్రభుత్వ నిర్ణయం వల్ల 15,891 మంది కుటుంబ సభ్యులకు రేషన్ సరుకులు అందే అవకాశం ఉంది.

రాజధాని రోడ్ల పరిశీలన

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్న రహదారుల్లో ఈ- 8, ఎన్-9 రోడ్లను ఆ బ్యాంక్ ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. వీటి నిర్మాణంలో పాలుపంచుకుంటున్న కార్మికుల కోసం ఏర్పాటు చేసిన భద్రతాచర్యల గురించి వాకబు చేసి, ప్రత్యక్షంగా చూసి, సంతృప్తి వ్యక్తపరిచారు. కార్మికులకు నిర్మాణ సంస్థలు కల్పిస్తున్న సదుపాయాల గురించి నేరుగా వారినే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ అంశాల్లో పాటించాల్సిన కొన్ని సూచనలిచ్చారు. ఈ పర్యటనలో ఏడీసీ సీఈ టి.మోజెస్‌కుమార్, సీఆర్డీఏ స్ట్రాటజీ విభాగపు డైరెక్టర్ జేఎస్సార్కే శాస్త్రి తదితర అధికారులు పాల్గొన్నారు.



రహదారిని పరిశీలిస్తున్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, ఏడీసీ, సీఆర్డీఏ అధికారులు

సెప్టెంబర్ 27న డిమాండ్ డే

● కనస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి

ఆంధ్రజ్యోతి, విజయవాడ: దేశవ్యాప్తంగా నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ డే పేరుతో సెప్టెంబర్ 27న దేశవ్యాప్త ఆందోళన చేపడతామని కనస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీడబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి వెల్లడించారు. బుధవారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో దాదాపు 6 కోట్ల మంది నిర్మాణ రంగ కార్మికులు ఉండగా, 2కోట్ల మంది మాత్రమే సంక్షేమ బోర్డులో రిజిస్టర్ చేయించుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు రూ. 35వేల కోట్లు సెస్ ద్వారా వసూలుచేస్తే వాటిలో బోర్డు కేవలం రూ.7కోట్లు మాత్రమే కార్మికుల సంక్షేమానికి వెచ్చించిందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు నిధులను పక్కకు మళ్లిస్తున్నాయని ఆరోపించారు. గ్రీన్‌బెల్ట్ పేరుతో సుప్రీంకోర్టు తీర్పును అడ్డుపెట్టుకుని ప్రభుత్వం మైనింగ్‌ను పూర్తిగా నిలిపివేసిందన్నారు. దీనివల్ల నిర్మాణరంగంతోపాటు రియల్ ఎస్టేట్‌రంగం కూడా దెబ్బతింటోందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మాణ రంగ మెటీరియల్‌పై జీఎస్‌టీ వల్ల భారం పెరిగిందని, ప్రభుత్వం ఆ భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఢిల్లీలో నవంబర్ 9 నుంచి 11 వరకు బీఎంఎస్ మినహా అన్ని ట్రేడ్ యూనియన్లు పాల్గొనే మహా పడావో కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుంచి నిర్మాణ రంగ కార్మికులు పాల్గొంటారని తెలిపారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. సింగారవేలు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులు కోల్పోయేలా ప్రభుత్వం చట్టాల్లో మార్పు తీసుకువస్తోందని, దీన్ని వ్యతిరేకించాలన్నారు. సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.ఉమామహేశ్వరరావు, సి.నరసింహారావు పాల్గొన్నారు.

సుందరంగా విజయవాడ

● సీఆర్‌డీఏకి సీఎం ఆదేశం

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని సీఆర్‌డీఏ అధికారులను ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు ఆదేశించారు. వెలగపూడిలో సీఎం చంద్రబాబు సమక్షంలో బుధవారం సీఆర్‌డీఏ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. విజయవాడనగరంలోని రాజీవ్‌గాంధీ పార్క్‌తోపాటు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్, ఇంద్రకీలాద్రి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. కనకదుర్గ ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడం, కేశఖండనశాల, క్యూలైన్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రతిపాదిత 'రాజీవ్‌గాంధీ పార్క్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టు' పురోగతి గురించి అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథి వివరించినప్పుడు ఆయన ఈ సూచన చేశారు.



ఉపకారవేతనాలు అందుకున్న విద్యార్థులతో డీజీపీ, రామచంద్రప్రభు, ఎస్పీలు విజయరావు తదితరులు

విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలి

● డీజీపీ నండూరి సాంబశివరావు

గుంటూరు: ఎప్పుడూ బట్టీ పట్టడం, మూస పద్ధతిలో చదవడం కంటే విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలని డీజీపీ నండూరి సాంబశివరావు తెలిపారు. ప్రతిభావంతులైన పోలీస్ పిల్లలకు తులసి రామచంద్రప్రభు అందజేస్తున్న విద్యా పురస్కారాల పంపిణీ కార్యక్రమం బుధవారం గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 20 ఏళ్లుగా తులసి రామచంద్రప్రభు ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా రూ.14 కోట్ల వరకు విద్యా పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. ప్రతి పోలీస్ కుటుంబంలోని పిల్లలు ఆయన స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రామచంద్రప్రభు అందరిలాగా విదేశాలకు వెళ్లి సంపాదించాలని ఆలోచించకుండా ఇక్కడే ఉండి జపాన్, జర్మన్‌ల టెక్నాలజీతో పోటీ పడి పారిశ్రామికవేత్తగా ఎదిగారన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమాజంలో పోలీస్ అంటే ఒకరకమైన తప్పుడు అభిప్రాయం ఉండడం ఆవేదన కలిగిస్తోందన్నారు. సమాజంలో నిత్యం ఎన్నో సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంటున్నామన్నారు. కూతురిమీద తండ్రి అత్యాచారం చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇలాంటివెన్నో ఘటనలను చూడాల్సి రావడం బాధ కలిగిస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే సోషల్ మీడియాను వదిలేయాలని సూచించారు. కళాశాలలకు డ్రగ్స్ సంస్కృతి విస్తరించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. విద్యార్థులు ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా చూసే కంటే మంచి పుస్తకాలు కొని చదువుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఓ శ్రీమంతుడు కావాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలను ఉత్తములుగా పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఇక నుంచి స్కాలర్‌షిప్పుతో పాటు ఓ మంచి పుస్తకాన్ని కూడా ఇవ్వాలని ఆయనకు సూచించారు. తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇచ్చే క్రమంలో పోలీసుల పిల్లలకు ఇవ్వడం లేదని చెప్పడంతో దరఖాస్తు చేసుకున్న ఓ యువతి కన్నీళ్లు పెట్టుకుందన్నారు. ఆ కన్నీరే తనను కదిలించాయన్నారు. డీఐజీ గోపాలరావు మాట్లాడుతూ పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులంతా భవిష్యత్తులో పది మందికి సేవ చేసే స్థాయికి చేరాలన్నారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ పురస్కారాల స్ఫూర్తితో మంచిగా ఎదిగి సమాజానికి ఉపయోగపడాలన్నారు. అర్బన్ ఎస్పీ విజయరావు మాట్లాడుతూ రామచంద్రప్రభుకు సమాజానికి సేవ చేయాలనే ధృక్పధం ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తులసి యోగేష్, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు, కోశాధికారి గోపాల్, ప్రధాన కార్యదర్శి దళవాయి సుబ్రహ్మణ్యం, అర్బన్, రూరల్ అధ్యక్షులు జేవీ, చందు పూర్ణచంద్రరావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రూరల్‌లో 250 మంది విద్యార్థులకు రూ. 9.70 లక్షలు, అర్బన్‌లో 12 మందికి రూ. 6.32 లక్షలు వెరసి రూ. 16లక్షల చెక్కులను పంపిణీ చేశారు.

టీడీపీ జిల్లా నాయకులకు మంత్రి అఖిలప్రియ కృతజ్ఞతలు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: నంద్యాల ఉప ఎన్నికలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి గెలుపునకు బాట వేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులకు మంత్రి భూమా అఖిలప్రియ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నగరానికి వచ్చిన ఆమె డొంకరోడ్డులో మీడియాతో మాట్లాడారు. పార్టీ జిల్లా నాయకులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, జీవీ ఆంజనేయులు, డొక్కా మాణిక్యవరప్రసాద్, హిదాయత్, మద్ధాళి గిరిధర్ తదితరులు నంద్యాల వచ్చి రోజుల తరబడి అక్కడే ఉండి ప్రచారం నిర్వహించి బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం విశేషం కృషి చేస్తారని ప్రశంసించారు. 2019 ఎన్నికల్లోనూ రాష్ట్రమంతటా నంద్యాల ఫలితమే రిపీట్ అవుతుందన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి భూమా అఖిలప్రియ, పక్కన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రైతుకు గిట్టుబాటు ధర కోసమే ఈ-నామ్

ఆంధ్రజ్యోతి - గుంటూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ-నామ్ విధానాన్ని సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకొస్తోందని మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు తెలిపారు. ఈ-నామ్ అమలుపై బుధవారం యార్డు సమావేశమందిరంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో ఆయన ప్రసంగించారు. రైతులు తమ ఉత్పత్తులను నిరాటంకంగా విక్రయించుకోవడానికి, కొనుగోలు చేయడానికి ఈ-నామ్ అమలులోకి తీసుకొస్తున్నామన్నారు. వినియోగదారులు, ఉత్పత్తిదారులకు లబ్ధి చేకూరే విధంగా ఈ-నామ్ ఉంటుందన్నారు. అన్ని యార్డుల్లో నాణ్యత పరీక్షించడానికి ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. సమావేశంలో యార్డు కార్యదర్శి ఎం దివాకర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ కొత్తూరి వెంకట్, ఈనామ్ ఏపీ మేనేజర్ చంద్రశేఖర్, కార్యదర్శి గ్రేడ్-2 ఇస్మాయిల్, సహాయ కార్యదర్శి సీహెచ్ సుబ్రహ్మణ్యం, దిగుమతి వ్యాపారుల సంఘం నాయకుడు సాంబిరెడ్డి, పమిడి కృష్ణ పాల్గొన్నారు.



ఈ-నామ్ విధానంపై జరిగిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో ప్రసంగిస్తున్న మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ

ప్రజా ప్రయోజనాల కోసమే జీఎస్టీ

● సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ శ్రీహరి

గుంటూరు(సంగడిగుంట): దశాబ్దాల కాలం పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న పన్నుల విధానం వల్ల పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, వినియోగదారులు ఎదుర్కొన్న సమస్యల నుంచి జీఎస్టీ అమలు ద్వారా విముక్తి లభించిందని కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ ఎం. శ్రీహరిరావు తెలిపారు. ఏపీఎస్‌పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవేర్‌నెస్, అవుట్‌రీచ్ ప్రోగ్రామ్స్, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్ అనే అంశంపై అరండల్‌పేటలో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో వి.నారాయణరెడ్డి, అసోసియేషన్ కార్యదర్శి పి.ఆనందరావు, సుధీర్‌బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్ఎంకు 17 ఫిర్యాదులు

గుంటూరు: డయల్ యువర్ ఆర్టీసీ ఆర్ఎం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 17 ఫిర్యాదులు అందాయి. ఆయా ఫిర్యాదులు, సమస్యలు తెలుసుకున్న ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి పరిష్కారానికి ఆయా డిపో మేనేజర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. పాతగుంటూరు నుంచి గుప్తా మాట్లాడుతూ పాతగుంటూరు నుంచి హౌసింగ్‌బోర్డు వరకు సిటీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. పాతగుంటూరు మీదుగా సిటీ బస్సులు ఏర్పాటు చేయాలని కోటేశ్వరరావు కోరారు. వెంగళాయపాలెం నుంచి కుమార్ మాట్లాడుతూ నగరంలో ఆటోల తాకిడి పెరిగిందని, లైసెన్స్‌లు లేనివారు కూడా నడుపుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని రవాణాశాఖ అధికారులతో తనిఖీలు చేపట్టాలని కోరారు.

వీవీఐటీలో ముగిసిన వర్క్‌షాప్

పెదకాకాని: వీవీఐటీలో రెండు రోజుల పాటు జరిగిన ఇంజనీర్స్ వర్సెస్ ఆర్ ప్రోగ్రామింగ్ - ఏ లెర్నింగ్ ఫ్లాటుఫాం విన్ వర్క్‌షాప్ బుధవారంతో ముగిసిందని ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కళాశాలలో జరిగిన వర్క్‌షాపుకు రీసోర్స్ పర్సన్‌గా ఎంఫిజో ఐటీ సొల్యూషన్స్, హైదరాబాద్, డైరెక్టర్ డాక్టర్ కాశీనాథుని శిరీష హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కాశీనాథుని శిరీష మాట్లాడుతూ ఆర్ ప్రోగ్రామింగ్ హెల్త్‌కేర్, రిటైల్, ఫైనాన్షియల్ డేటా ఎనాలసిస్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బిగ్ డేటా అనాలసిస్, మెషీన్ లెర్నింగ్ టూల్స్ వంటిరంగాలలో ఉపాధి అవకాశాలున్నాయన్నారు. సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి, వారిలోని నైపుణ్యాలను పెంపొందించడానికి ఇంటరాక్షన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ బాలిక ఆచూకీ కోసం ఐదు బృందాలు

గుంటూరు: తాడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో పదిహేను రోజుల క్రితం అదృశ్యమైన బాలిక దీప్తీ చౌదరి ఆచూకీ కోసం ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ జిల్లా పరిధిలో బాలబాలికల అదృశ్యం కేసులపై సీరియస్‌గా స్పందిస్తున్నట్లు తెలిపారు. బాలిక ఆచూకీ చెప్పిన వారికి రూ.30 వేలు నజరానాగా ప్రకటించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సుబ్బరాయుడు, సౌత్ డీఎస్పీ శ్రీనివాసరావు, నల్లపాడు ఎస్ఐ అమీర్ తదితరులు పాల్గొన్నారు.



బాలిక ఫొటో విడుదల చేస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు

బహిరంగ మలవిసర్జనలేని జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

గుంటూరు(పాతగుంటూరు): జిల్లాలో గ్రామాలు మారుగుదొడ్లతో స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ లక్ష్యాలకు దూరంగా ఉన్న గ్రామాలపై దృష్టి సారించాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకునేలా చూడాలన్నారు. సెప్టెంబర్ 5 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి జియోట్యాగింగ్ ద్వారా అనుసంధానం చేయాలన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో లక్ష్యాలను చేరుకునే వరకు ఈ కార్యక్రమంపై నిరంతరం సమీక్షిస్తానని స్పష్టం చేశారు.

తెలుగులో జీఎస్టీ గురించి..

గుంటూరు : జీఎస్టీ చట్టాన్ని సరళమైన తెలుగుభాషలోకి అనువదించటం అభినందనీయమని వాణిజ్య పన్నులశాఖ గుంటూరు-2 డివిజన్ జాయింట్ కమిషనర్ మేడా రాంబాబు తెలిపారు. డీసీటీవో సుభాష్(కర్నూలు) అనువదించిన పుస్తకాలను వాణిజ్యపన్నుశాఖ కార్యాల యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీలు ప్రకాశరావు, నీరజ, మేనేజర్లు కృష్ణయ్య, శేషగిరి రావు, ఉద్యోగ సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, సయ్యద్ జానీబాషా పాల్గొన్నారు.



జీఎస్టీపై తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జేసీలు రాంబాబు, రాజాబాబు

పోలీస్ శిక్షణకు స్వచ్ఛంద సేవకులు

● అర్బన్ ఎస్పీ విజయరావు

గుంటూరు : పోలీస్ శాఖలో విద్యార్థుల ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. వారికి శిక్షణ ఇచ్చేందుకు అర్బన్ జిల్లా పరిధిలో పది మంది స్వచ్ఛంద సేవకులను ఎంపిక చేసి ముందుగా వారికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. పోలీస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన అదనపు ఎస్పీలు ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సేవా ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లా నుంచి 10 మంది స్వచ్ఛంద సేవకులను ఎంపిక చేసి వారికి పోలీస్ శాఖ ద్వారా ఇప్పించడం జరుగుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమం వలన పిల్లలకు దేశ భక్తి, సామాజిక స్పృహ, కష్టాలు, ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకునే తత్వం అలవడుతాయన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ వైటీ నాయుడు, డీఎస్పీలు సరిత, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన

అమరావతి: మండల పరిధిలోని మునగోడు గ్రామంలోని మైనారిటీ కాలనీలో సుమారు రూ.7 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో మునగోడు సహకార సంఘ అధ్యక్షులు సీహెచ్ శౌరయ్య, సర్పంచ్ షేక్ ఖాజాబీ షరీఫ్, మండల టీడీపీ నాయకులు మల్లాది విష్ణు, షేక్ మాబు సుభాని తదితర నాయకులు పాల్గొని శంకుస్థాపన చేశారు.

ఈ శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎం నర్సింహారెడ్డి, షేక్ బాత్‌షా, యాలాద్రి, సదాశివుడు, శివ, అబ్దుల్, మస్తాన్ షరీఫ్, ఎన్ వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు, ముస్లిం సంఘ పెద్దలు, షేక్ వైదా తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

తాడికొండ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ: అధికారులు సమన్వయంతో పనిచేయాలని అప్పుడే రైతుల సమస్యలు తీరతాయని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు తమ అవస్థలను వినిపించారు. కాళ్లు అరిగేలా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యలు తీరడం లేదని రావెల గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రైతులు మాట్లాడుతూ భూములకు సంబంధించిన వారసత్వ ధ్రువీకరణ పత్రాలు, భూ సర్వేలు, సర్వే చేసిన భూములకు నివేదికలు, ఇవ్వడం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అధికారులను సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ కంఠం భూమికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్టిఫికెట్లు మంజూరు చేయలేదని అధికారులు వివరణ ఇచ్చారు. గ్రామ కంఠాల్లో భూముల రిజిస్ట్రేషన్‌పై తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రెవెన్యూ వ్యవస్థ నమ్మకం కలిగేలా అధికారులు పని చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే అధికారులపై చర్యలు తప్పవని శాసన సభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షుడు దగ్గుమల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ రిజ్వానా, ఎంపీడీవో డి నరేంద్ర, తహసీల్దార్ జి అనిల్‌కుమార్, సర్పంచ్ బొంతా ఆదినారాయణ, టీడీపీ నాయకులు గుంటుపల్లి మధు, నూతలపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.



రైతుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న తాడికొండ శాసన సభ్యుడు తెనాలి శ్రావణ్‌కుమార్

ప్రతి బుధవారం తుళ్లూరు పీహెచ్‌సీలో నేత్ర పరీక్షలు

8 వరకు నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు



తుళ్లూరు పీహెచ్‌సీలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు నాయక్

తుళ్లూరు: ప్రతి బుధవారం తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి డీడీ నాయక్ తెలిపారు. బుధవారం దాదాపు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సెప్టెంబరు 8 వరకు నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాయక్ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తెలిపారు. నేత్రదానం మృతి చెందిన వారి కన్నుల నుంచి నల్లటి కార్నియా అనే పొరను మాత్రమే సేకరించి మిగిలిన కనుగుడ్డును అలాగే ఉంచుతారని తెలిపారు.



బహుమతులు పొందిన విద్యార్థులతో డాక్టర్ యశస్వి రమణ, కళాశాల సిబ్బంది

ప్రయోగాల ద్వారానే ఫలితాలు

ఆర్థోపెడిక్ వైద్యుడు యశస్వి రమణ

తాడికొండ: ప్రయోగాల ద్వారానే పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం సులభంగా ఉంటుందని గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ యశస్వి రమణ అన్నారు. బుధవారం లాం చలపతి ఫార్మశి కళాశాల ఫార్మా ఎనలైటికల్ - 2017 ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనలైటికల్ పరికరాల పని తీరును క్రమాంకణ పద్ధతులను, ఔషధ పరిమాణాల నిర్మాణాలను సరిచేయడానికి ఐఆర్, ఎన్ఎంఆర్, మాస్‌చక్రోస్కోపి ద్వారా ఔషధ పరమాణుల నిర్మాణం కనుగొనవచ్చన్నారు. నకిలీ మందులను మార్కెట్లోకి వచ్చే ప్రమాదం ఉంది కనుక ఎనలైటికల్ పరికరాలను తరచూ క్రమాంకణం చేయాలన్నారు. ఫార్మ ఎనలైటికా 2017 కార్యక్రమంలో పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలలో గుంటూరు హిందూ ఫార్మశీ కళాశాలకు చెందిన ఎస్‌కే యాస్మిన్‌కు ప్రథమ, వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మశి కళాశాలకు చెందిన టి లక్ష్మికి ద్వితీయ, చలపతి ఫార్మశి కళాశాలకు చెందిన ఎం భార్గవికి తృతీయ బహుమతులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌రామారావు, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఉచితంగా ఆధార్ నమోదు

తాడికొండ: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన శిశు ఆధార్ ప్రాజెక్ట్ కామన్ సర్వీస్ కేంద్రం (సీఎస్సీ) ఆధ్వర్యంలో ఉచితంగా చిన్నారులకు ఆధార్ నమోదు చేస్తున్నట్లు నిర్వాహకులు సింగు సురేష్ తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పొన్నెకల్లు మట్టుపల్లి సెంటర్ వద్ద ఉన్న సాంబశివ ఇంటర్‌నెట్ అండ్ సీఎస్‌సీలో ఆధార్ నమోదు చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఆధార్ నమోదు కోసం వచ్చే చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రులు ఇద్దరిలో ఎవరిదైనా ఒకరి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9640437193లో సంప్రదించాలని కోరారు.

బడేపురంలో ఎంపీటీసీ సొంత ఖర్చుతో రోడ్డుకు మరమ్మతులు

తాడికొండ: తాడికొండ శివారు గ్రామం బడేపురంలో ప్రధాన రహదారికి ఎంపీటీసీ ఆళ్ల హనుమంతరావు తన సొంత ఖర్చులతో మట్టిని తోలించి రోడ్డుపై ఉన్న గోతులకు మరమ్మతులు చేయించారు. ఈ రోడ్డు అభివృద్ధి కోసం ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగి ఫలితం లేకపోవడంతో తన సొంత నిధులతో మరమ్మతులు చేయించినట్లు ఎంపీటీసీ తెలిపారు.

గణపతి విగ్రహాల ఊరేగింపునకు ఆటంకం కలుగకుండా రోడ్డుకు మరమ్మతులు చేయించిన ఎంపీటీసీ హనుమంతరావును పలువురు అభినందించారు.

సినిమా గైడ్

వీఎం (తాడికొండ)	వివేకం
సంధ్య (అమరావతి)	ఫిదా
ఆనందమహల్ (లెమల్లె)	నేనే రాజు నేనే మంత్రి

వైభవంగా గణేశ్ నిమజ్జనం

తుళ్లూరు: మండలంలో గణేష్ నిమజ్జనం వైభవంగా జరిగింది. విగ్రహాలకు భక్త కమిటీలు బుధవారం గ్రామోత్సవం నిర్వహించాయి. తుళ్లూరులోని ఐనచెరువు, ఎక్స్చేంజ్ సెంటర్, పడమట బజారు, ఎస్సీ కాలని విఘ్నేశ్వరులకు గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని డీజేకు తగ్గట్టు స్టెప్‌లు వేసారు.

రూ.48 వేలు పలికిన లడ్డుప్రసాదం

అమరావతి: మండల పరిధిలోని మల్లాది గ్రామంలోని చింతచెట్టు సెంటర్‌లో గణనాధుని లడ్డు వేలం బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన వెంపా శ్రీనివాసరావు దేవుడి లడ్డు ప్రసాదాన్ని రూ.48 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంపా జ్వాలా నరసింహారావు, మాజీ సర్పంచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విగ్రహాన్ని ఊరేగించి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకే అమృతహస్తం

● ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్‌బాబు

మంగళగిరి: తల్లీబిడ్డలలో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకే ప్రభుత్వం అన్న అమృతహస్తం పథకాన్ని ప్రారంభించిందని మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ సుఖజీవన్‌బాబు అన్నారు. మంగళగిరి ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం సాయంత్రం తొమ్మిది సెక్టార్ల సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ సుఖజీవన్‌బాబు మాట్లాడుతూ ఈ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి వీలైనంత ఎక్కువ మంది లబ్ధి పొందేలా సీడీపీవోలు, సూపర్‌వైజర్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేంద్రాల పనితీరును బట్టి గ్రేడింగ్ ఇస్తామన్నారు. సమావేశంలో మంగళగిరి సీడీపీవో భారతి, ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అంధుల సంగీత విభావరి



మనోనేత్ర బ్లైండ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళగిరి బస్టాండు వద్ద అంధ కళాకారులు నిర్వహించిన సంగీత విభావరి ప్రజలను అలరించింది. గుడివాడకు చెందిన హేమలత, జగన్ బృందాలు తమ గీతాలతో సంగీత ప్రియులను ఆకట్టుకున్నారు. **-మంగళగిరి**

గణపతికి లక్ష గరికార్చన



తాడికొండ: గ్రామంలోని గోపాల కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి ఉత్సవాల్లో భాగంగా గణపతి అర్చన, లక్ష గరికార్చన, లక్ష్మీ గణపతి హోమం అత్యంత వైభవంగా జరిగింది. భవానీ పీఠం వ్యవస్థాపకులు కొల్లిపర నాగకోటేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం జరిగింది.

హామీలు నెరవేర్చని చంద్రబాబు: కత్తెర సురేష్

తాడికొండ: 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు ఇంతవరకు నెరవేర్చలేదని వైసీపీ నియోజకవర్గ సమన్వయ కార్యదర్శి కత్తెర సురేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోసపూరిత హామీలిచ్చి ఎన్నికల్లో గెలిచిన తరువాత వాటి గురించి విస్మరించారన్నారు. నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో అదికారం, డబ్బు, పరపతిని ఉపయోగించి గెలిచారని విమర్శించారు. నెరవేర్చగలిగిన హామీలతో రూపొందించిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామన్నారు. తమ పార్టీ గుర్తుతో గెలిచి ఫిరాయించిన నేతలంతా రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు.

బ్యాంకు ఉద్యోగినులకు కాపు నేతల సత్కారం

తాడేపల్లి టౌన్: ఏపీ రాష్ట్ర కాపునాడు ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంకు (బజార్ బ్రాంచ్) ఉద్యోగినులను బుధవారం సత్కరించారు. ఎస్‌బీఐ బజార్ బ్రాంచ్ మేనేజర్ డి.కళ్యాణి, క్యాషియర్ రమావత్ గంగకు ఈ సన్మానం జరిగింది. ఉండవల్లిలోని ఎస్‌బీఐ బ్యాంకుకు వీరి బదిలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపునాడు అధికార ప్రతినిధి బేతు రామ్మోహనరావు, పట్టణ యువత అధ్యక్షుడు పెండ్యాల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాల్వలో పడిన లేగదూడ రక్షించిన స్థానికులు




మంగళగిరి టౌన్: మంగళగిరి గౌతమబుద్ధ రోడ్డు వెంబడి ప్రధాన మురుగు కాల్వలో ప్రమాదవశాత్తూ ఆవు పడిపోయింది. కెనడీ స్కూల్ సమీపంలో మంగళవారం ఉదయం ఓ లేగదూడ కాల్వలో పడింది. బుధవారం మధ్యాహ్నం వరకు బయటికి వచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి నరకయాతన అనుభవించింది. లేగదూడ అవస్థలు గమనించిన స్థానికులు తాళ్ల సాయంతో బయటికి తీసే ప్రయత్నం చేశారు. దాదాపు గంటసేపు శ్రమించి ఎట్టకేలకు బయటికి తీశారు. అధికారులు మురుగు కాల్వలపై మూతలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

41 మండలాల్లో 8.5 మి.మీ సగటు వర్షపాతం

● మేడికొండూరులో అధిక వర్షం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో బుధవారం ఉదయం 8గంటల వరకు 41 మండలాల్లో 8.5 మిల్లీమీటర్లు సగటు వర్షపాతం నమోదైంది. అధికంగా మేడికొండూరులో 37 మిల్లీమీటర్లు, తక్కువగా కాకుమానులో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మి.మీ. వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 30 తేదీ ఉదయం 8గంటల వరకు 149.2 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 204.1 మి.మీ. కురిసి 37 శాతం ఎక్కువగా ఉంది. తుళ్లూరు, దుగ్గిరాల, గుంటూరు, కారంపూడి, మాచవరం, తాడేపల్లి, కాకుమాను, నూజెండ్ల మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురంలో 128 శాతం వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 37శాతం వర్షపాతం ఎక్కువగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

'ఐపెడ్'కు జేడీఏ కృపాదాస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : ప్రపంచ బ్యాంక్ నిధులతో రూపొందించిన ఐపెడ్ పథకం అమలుకు వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుడు కృపాదాస్‌ను నియమితులయ్యారు. రాష్ట్రప్రభుత్వం అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో శాశ్వత కరువు నివారణకు ప్రపంచబ్యాంక్ సాయంతో ప్రత్యేక పథకాన్ని చేపట్టింది. రూ. 500కోట్లతో ఐదేళ్లపాటు ఈ పథకాన్ని అమలుచేస్తారు. వ్యవసాయ రంగం, రైతుల ఆర్థికస్థితిగతులు దశలవారీ మెరుగుపడే విధంగా ఈ పథకంలో వివిధ కార్యక్రమాలు ప్రతిపాదించారు. చుట్టుగుంట సెంటర్‌లోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఐపెడ్ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఐదేళ్ల పాటు దీనిని పర్యవేక్షించడానికి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పోస్టులో జేడీఏ కృపాదాస్‌ను నియమించారు. ఆయన త్వరలో కమిషనర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు.

నేడు సంచార జాతుల విముక్తి దినోత్సవం

చిలకలూరిపేట అర్బన్ : గుంటూరు అరండల్‌పేట వైన్ డీలర్స్ కల్యాణ మండపంలో గురువారం నిర్వహిస్తున్న సంచారజాతుల విముక్తి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని దాసరి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుపాకుల అప్పారావు పిలుపునిచ్చారు. గత 65 సంవత్సరాలుగా సంచారజాతుల విముక్తి దినోత్సవం జరుపుకుంటున్నా వారికి సంబంధించిన సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. 1952లో సిటీ యాక్ట్ నుంచి విముక్తి చెందిన జాతులు ప్రతి సంవత్సరం ఆగస్టు 31న సంచార జాతుల విముక్తి దినోత్సవం జరుపుకుంటున్నాయన్నారు. ఈ సమావేశానికి దాసరి కులస్థులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

1న బాల బాలికల స్విమ్మింగ్ పోటీలు

నరసరావుపేట టౌన్ : జిల్లా స్థాయిలో అండర్ - 14, అండర్ - 17 విభాగాల్లో బాల బాలికలకు స్విమ్మింగ్ పోటీలు సెప్టెంబరు 1వ తేదీ జరుగుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏవీ చిరంజీవిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్‌లో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం తీసుకుని రావాలని సూచించారు. అండర్ - 14 విభాగంలో 6, 7, 8 తరగతులు చదువుతూ 2004 జనవరి 1 తరువాత జన్మించినవారు, అండర్ - 17 విభాగంలో 9, 10 తరగతులు చదువుతూ 2001 జనవరి 1 తరువాత జన్మించిన వారు అర్హులని ఆయన తెలిపారు. అదనపు సమాచారం కోసం సెల్‌నం: 99495 79893ను సంప్రదించాలని సూచించారు.

నేడు వర్సిటీలో ఇండో - ఆఫ్రికన్ సదస్సు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం 6వ ఇండో- ఆఫ్రికన్ సదస్సు జరుగుతుందని ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.ప్రమీలారాణి తెలిపారు. ముఖ్య వక్తలుగా విట్ వర్సిటీ తమిళనాడు కెమిస్ట్రీ విభాగం ఆచార్యులు ఎం.హిమజ, ఇథియోపియాకు చెందిన ఆచార్య సుభాష్‌చంద్ర హాజరవుతున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి


బ్రాయిలర్ బర్డ్	98.00, 106.00, 117.00
చికెన్ విత్ స్కిన్	188.00
చికెన్‌స్కిన్‌లెస్	198.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	92.00
రిటైల్ లైవ్	107.00
విత్‌స్కిన్	150.00
స్కిన్‌లెస్	177.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు: జిల్లాలో గురువారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 34 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 25 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 35-26, తెనాలి 34-26, మాచర్ల 33-24, బాపట్ల 35-26, నరసరావుపేట 34-25 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి గురువారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్‌ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ -గరుడ (ఏసీ)-43, రాత్రి 10.50- గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)- 33, రాత్రి 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ -ఇంద్ర (ఏసీ)-36, రాత్రి 9.45- గుంటూరు- కేపీహెచ్‌బీ- ఇంద్ర(ఏసీ)-0, రాత్రి 8.30-గుంటూరు- చెన్నై- సూపర్ లగ్జరీ-33 అని ఆర్‌ఎం తెలిపారు.

సాగర్‌లో 500.00 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం బుధవారం నాటికి 500.00 అడుగులు ఉంది. ఇది 115.31 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 686 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 907 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 907 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 786.00 అడుగులు ఉంది. ఇది 22.71 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 5.09 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 5.09 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి సగటున 1614 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 5,009 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 5009 క్యూసెక్కుల నీటిని బుధవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 11.6 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 270 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 287, పశ్చిమ కాల్వకు 151, నిజాంపట్నంకాల్వకు 218, రేపల్లెకాల్వకు 1360, కొమ్మమూరు కాల్వకు 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

67,777 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, ఆంధ్రజ్యోతి: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి బుధవారం 64,776 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 67,777 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 21,570 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో బుధవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్టంగా రూ. 1,200, గరిష్టంగా రూ. 8,300, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,700, రూ. 12,500, తెల్లకాయలు రూ. 700, రూ. 5,300, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,500, రూ. 8,400, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,300, రూ. 11,800, ఏసీ తెల్లకాయలు రూ. 2,000, రూ. 4,500 ధర లభించినట్లు తెలిపారు.

324 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్‌యార్డులో 324 బస్తాల పసుపును బుధవారం ఈ-నామ్ ద్వారా రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్టధర రూ.3500, గరిష్టధర రూ. 6850, మోడల్‌ధర రూ. 5075 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్టధర రూ. 3100, గరిష్టధర రూ. 6850, మోడల్‌ధర రూ. 5650 పలికింది.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో బుధవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 1400 నుంచి రూ.1600 . పండుకాయ, సన్న రకం రూ.1000 నుంచి రూ. 1200 ధరలు పలికాయి.

కల్తీ ఎరువులపై విజిలెన్స్

- గూడవల్లిలో దాడులు.. 238 బస్తాల సీజ్
- ఎరువుల్లో ఇసుక, మట్టి ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తింపు
- మిక్సింగ్ యూనిట్ల నుంచే నాణ్యత లేని ఎరువుల సరఫరా అని నిర్ధారణ

ఆంధ్రజ్యోతి - గుంటూరు/చెరుకుపల్లి: మిక్సింగ్ యూనిట్‌లలో తయారైన నాణ్యత లేని ఎరువులను జిల్లాలోని పలు ప్రాంతాల్లోని దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో కల్తీ ఎరువులపై విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం బెల్లంకొండలో దాడి చేసి బహిర్గతం చేశారు. తాజాగా బుధవారం చెరుకుపల్లి మండలం గూడవల్లిలోని దుకాణాల్లో తనిఖీలు చేసి రూ. 1.57 లక్షల విలువైన 238 బస్తాల ఎరువులను సీజ్ చేశారు. గూడవల్లి షాపుల్లో 20-20-0, సింగిల్ సూపర్ పాస్పేట్, త్రిబుల్ సూపర్ పాస్పేట్ అనే మూడు రకాల ఎరువులను విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఎరువుల బస్తాలపై మేడ్ ఇన్ చైనా అనే స్టిక్కర్ ఉందని అధికారులు తెలిపారు. ఈ ఎరువులను గ్లాసులో తీసుకొని నీరు పోసి పరిశీలించగా కాసేపటికి గ్లాసు అడుగున ఇసుక, మట్టి తేలింది. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ సామినేని అంతోనిరాజ్, ఏవో వెంకటరావు, కోటేశ్వరరావు, నాంచారయ్య, చెరుకుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్ దాడుల్లో పాల్గొన్నారు.



ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

మిక్సింగ్ యూనిట్లలోనే కల్తీలు

మిక్సింగ్ యూనిట్లలోనే ఎరువుల్లో కల్తీలు జరుగుతున్నట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. ఈ ఎరువులను దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. మిక్సింగ్ యూనిట్‌లలో రసాయనిక పదార్థాలతో పాటు సున్నం, సన్న ఇసుక, ఇతర వస్తువులను కలిపి తయారు చేస్తున్నారని గుర్తించారు. 50 కిలోల ఎరువుల బస్తా ఇతర కంపెనీల కంటే తక్కువ ధరకు ఇస్తున్నారు. దీంతో జిల్లాలోని కొంతమంది ఎరువుల వ్యాపారులకు దళారులు సరుకు అప్పగిస్తున్నారు. 50 కిలోల బస్తాకు మార్కెట్‌లో ఉన్న ధర కంటే రూ.వంద తక్కువకు వస్తుంది. దీంతో వ్యాపారులు ఈ సరుకును కొనుగోలు చేసి రైతులకు అమ్ముతున్నారు. మిక్సింగ్ యూనిట్‌లో తయారయ్యే వివిధ రకాల ఎరువుల బస్తాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు శాంపిల్స్ తీయడం లేదు. దీంతో యథేచ్ఛగా కల్తీలు జరుగుతున్నాయని సమాచారం.

క్రీడాకారుల అభ్యున్నతికి సహకారమందిస్తా : యరపతినేని

పిడుగురాళ్లటౌన్: క్రీడాకారుల అభ్యున్నతికి సహకారమందిస్తానని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మాచవరం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల శ్రావణి సాఫ్ట్‌బాల్ ఏషియన్ వరల్డ్‌కప్ పోటీలకుగాను చైనా, హాంకాంగ్ దేశాల్లో పాల్గొనేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతోంది. స్థానిక దేశం నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని బుధవారం సాయంత్రం శ్రావణిని పిడుగురాళ్లకు పిలిపించారు. రూ.25వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. పల్నాడు ప్రాంతంలో ఎందరో క్రీడాకారులు ఉన్నారని, ప్రతిభగల క్రీడాకారులకు తనవంతు సహకారం ఉంటుందని యరపతినేని పేర్కొన్నారు. పల్నాడుకు ఖ్యాతి తెచ్చేవిధంగా క్రీడాకారులు కృషిచేయాలని కోరారు.



శ్రావణికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా సత్తా చాటాలి

●అరుణ్‌కుమార్ మహంతి ● ఏఎంజీలో ముగిసిన సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం

చిలకలూరిపేట అర్బన్ : ఒంగోలు ఏబీఎం కళాశాల మైదానంలో సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి పేర్కొన్నారు. గత పది రోజులుగా ఏఎంజీ ఆవరణలో జిల్లా సాఫ్ట్‌బాల్ జట్టు సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహంతి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థినులు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. వారి క్రీడాభివృద్ధికి ప్రభుత్వం మంచి ప్రోత్సాహం ఇస్తోందన్నారు. అనంతరం జట్టు సభ్యులను ఆయన అభినందించారు. శిబిరంలో క్రీడాకారులకు పీఈటీ వీరశేఖర్, రేష్మాలు మెళకువలను నేర్పారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహారెడ్డి, ఏఎంజీ సీఏవో వి జయకుమార్, హెచ్ఎంలు మేరి, కృపాదానం, పీఈటీలు రాజు, రాజేష్, జీవని తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న అరుణ్‌కుమార్ మహంతి

జట్టు సభ్యులు వీరే..

ఎన్ బ్రహ్మేశ్వరి, ఎం కీర్తి, బి కళ్యాణి, ఎన్ కోటేశ్వరి బాయి, ఎస్ స్నేహ, షేక్ వర్షిత, వి చంద్రిక, వి ప్రియాంక, షేక్ నజీమా, పి చైతన్య, వి ఆశ్రిత, పూజిత, నందిని, మౌనిక, తేజ, ఝాన్సీలు.

మిరపకాసులు

రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన అదనపు ధర పథకం కొంత మంది దళారులు, కమీషన్ వ్యాపారులకు కాసులు కురిపించింది. మిర్చికి సరైన ధర లేకపోవడంతో క్వింటాకు రూ.1500 చొప్పున ప్రభుత్వం రైతులకు ఇచ్చింది. ఆ సొమ్మును స్వాహా చేసేందుకు కొందరు కమీషన్ వ్యాపారులు బినామీ రైతులను సృష్టించారు. సాగు ధ్రువీకరణ పత్రాలు తెచ్చి రైతులకు అందాల్సిన సుమారు రూ.20 లక్షలను డ్రా చేసుకున్నారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి విచారణ జరుపుతున్నారు.

- అదనపు ధర పథకంలో అవకతవకలు
- రైతుల పేరిట సొమ్ము చేసుకున్న దళారులు
- సాగు ధ్రువీకరణ పత్రాలను సృష్టించిన బినామీలు
- ఈపూరు మండలంలో రూ.20 లక్షల స్వాహాపై దర్యాప్తు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన అదనపు పథకం కొంత మంది దళారులు, కమీషన్ వ్యాపారులకు కాసులు కురిపించింది. గత ఏడాది పండిన మిర్చికి సరైన ధర లేకపోవడంతో క్వింటాకు రూ.1500 చొప్పున ప్రభుత్వం రైతులకు ఇచ్చింది. అనేక ప్రాంతాల్లో దళారులు రంగ ప్రవేశం చేసి కమీషన్ వ్యాపారుల ద్వారా ఈ పథకాన్ని పక్కదారి పట్టించారు. ఈ వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈపూరు ప్రాంతంలోని కొందరు దళారులు గుంటూరు యార్డులోని కమీషన్ వ్యాపారులతో చేతులు కలిపి ఈ వ్యవహారాన్ని నడిపినట్లు తెలిసింది. ఈపూరు మండలం కొండాయపాలెంలో సుమారు 70 మంది రూ.20 లక్షల మిర్చిని గుంటూరు యార్డులో అమ్మారు. కొండాయపాలెంలో ఉద్యానశాఖ అధికారులు 2016-17లో 11.4 హెక్టార్లు (27.5 ఎకరాలు) మిర్చి వేసినట్లు ఈ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేశారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉద్యోగులు మే- జూన్‌లో జరిగిన అమ్మకాల సందర్భంగా 70 మంది రైతులు మిర్చిని పండించినట్లు సాగు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారు. ఈ పత్రాల ఆధారంగా గుంటూరు యార్డులో కమీషన్ వ్యాపారులు సరుకు కొనుగోలు చేశారు. ఈ కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. వీటిపై దర్యాప్తు చేయాలని గుంటూరు యార్డు కార్యదర్శి దివాకర్ మార్కెటింగ్ శాఖ విజిలెన్స్ జేడీ రాజశేఖర్‌ను లిఖిత పూర్వకంగా కోరారు. విజిలెన్స్ జేడీ ఉద్యానశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు పంపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల 2016-17 ఈ క్రాప్ బుకింగ్‌లో కొండాయపాలెంలో కేవలం 11.4 హెక్టార్లలో మాత్రమే మిర్చి వేసినట్లు నమోదైంది. సాగు ధ్రువీకరణ పత్రాలు తెచ్చిన 70 మంది రైతులు, వారి పేరుతో జమ అయిన సొమ్ము, గుంటూరు యార్డులో వారి సరుకు కొనుగోలు చేసిన కమీషనర్ వ్యాపారి తదితరాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు మార్కెటింగ్ విజిలెన్స్ జేడీ తెలిపారు. దర్యాప్తు అయిన వెంటనే ఉద్యానశాఖ, మార్కెటింగ్ కమిషనర్‌లకు నివేదిక పంపుతామని రాజశేఖర్ స్పష్టం చేశారు.

క్రాప్ కల్టివేషన్ సర్టిఫికెట్ల దుర్వినియోగంపై కేసు నమోదు

వినుకొండ నియోజకవర్గంలోని పెద్ద కొండాయపాలెం, చినకొండాయపాలెం, బొగ్గారం గ్రామాల్లో క్రాప్ కల్టివేషన్ సర్టిఫికెట్ల దుర్వినియోగంపై పోలీసు కేసు నమోదైంది. 146 మంది రైతులు సర్టిఫికెట్లు తీసుకొచ్చి మిర్చియార్డులో మిరపకాయలు విక్రయించి ప్రభుత్వం అమలు చేసిన మద్దతు ధర పథకం ద్వారా లబ్ధి పొందారు. వీరిలో 62 మందికి ఇప్పటికే రూ. 15 లక్షల నగదు చెల్లించారు. అయితే ఆ మూడు గ్రామాల్లో మిర్చి సాగు జరిగినదాని కంటే అదనంగా సాగు చేసినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు రూపొందించి రైతుల పేరుతో కొంతమంది ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెట్టారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు స్పందించి బుధవారం అర్బన్ ఎస్పీ విజయరావుకు ఫిర్యాదు చేశారు. అలానే కలెక్టర్ కోన శశిధర్‌కి నివేదించారు. దీనిపై ఇప్పటికే డిపార్టుమెంట్ ఎంక్వయిరీ ప్రారంభం కాగా మరోవైపు క్రిమినల్ చర్యలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు. నల్లపాడు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.



డీసీఎంఎస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి యత్నం?

● చివరి నిమిషంలో అడ్డుపడిన కీలక నేత

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

నెల రోజుల నుంచి డీసీఎంఎస్‌లో కొనసాగుతున్న వ్యవహారం బుధవారం కీలక దశకు చేరింది. చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావును వ్యతిరేకిస్తున్న పాలక వర్గ సభ్యులు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడానికి సిద్ధం అయ్యారు. ఈ మేరకు తెనాలిలో ఉన్న సహకార శాఖ రిజిస్ట్రార్ రత్నావతికి నోటీసు అందజేయడానికి వెళ్లారని తెలిసింది. ఈ దశలో వ్యవహారం బయటకు రావడంతో కీలక నేత వెంటనే రంగంలోకి దిగారు. డీసీఎంఎస్ వ్యవహారం వీధిన పడితే అందరికి నష్టమని పాలక వర్గ సభ్యులకు ఫోన్‌లో నచ్చచెప్పారు. దీంతో అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చేందుకు వెళ్లిన వారు వెనుతిరిగారు. అనంతరం గుంటూరులో వీరితో ఆ కీలకనేత అనుచరుడు భేటీ అయినట్లు సమాచారం. రెండు, మూడు రోజుల్లో మరోసారి ఇరువర్గాలతో చర్చించి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆ కీలక నేత అనుచరుడు సూచించారు. డీసీఎంఎస్ వ్యవహారాల్లో పాలక వర్గ సభ్యుల సూచనలకే ప్రాధాన్యం ఇస్తామనే హామీతో ఈ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది.

నాలుగైదు నెలల నుంచి వివాదాలు

డీసీఎంఎస్‌లో సుమారు 4-5 నెలల నుంచి పాలక వర్గ సభ్యులు, చైర్మన్ మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. నెల రోజుల క్రితం జరిగిన పాలక వర్గ సమావేశానికి సభ్యులు హాజరు కాలేదు. కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది. తరువాత ఇరువర్గాలు డీసీఎంఎస్‌లో ఆధిపత్యం కోసం ఎత్తులు, పై ఎత్తులు వేశారు. పాలక వర్గంలో ముగ్గురు డైరెక్టర్ల విషయంతో పాటు పలు ఇతర అంశాలపై విభేదాలు రోజురోజుకు తీవ్రమయ్యాయి. ఈ దశలో అవిశ్వాస తీర్మానం వ్యవహారం వెలుగుచూడటంతో అధికారపార్టీలో చర్చకు దారి తీసింది. అయితే ఓ నేత జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినట్లు తెలిసింది.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిధిలోని..

ఆధునికీకరణ పనుల పరిశీలన



ఫిల్టర్ హౌస్ పనులను పరిశీలిస్తున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు

విజయపురిసౌత్: ప్రపంచ బ్యాంకు నిధులతో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిధిలో చేపట్టిన ఆధునికీకరణ పనులను ప్రపంచ బ్యాంకు కన్సల్టెంట్ కె పార్వతీశం బుధవారం పరిశీలించారు. కుడికాలువ పరిధిలో సుమారు రూ.25 కోట్ల వ్యయంతో జరిగిన 13, 14 ప్యాకేజీ పనులను పరిశీలించి ఈ పనుల్లో తాళ్లపల్లి, పశువేముల డీప్ కటింగ్ పనులు మిగిలి ఉన్నట్లు చెప్పారు. అనంతరం విజయపురిసౌత్ కాలనీ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 14 కోట్లతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం, సీసీ రోడ్లు, విద్యుదీకరణ, గెస్ట్‌హౌస్ పనులను పరిశీలించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి నిల్వలను చూశారు. ముందుగా గుంటూరులోని ఈడీ కార్యాలయ బిల్డింగ్‌ను, అమరావతి మేజర్, సత్తెనపల్లి గెస్ట్ హౌస్, బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్, లింగంగుంట్ల పరిధిలో జరిగిన లైనింగ్ పనులు పరిశీలించినట్లు పార్వతీశం పేర్కొన్నారు. జరిగిన పనులు, చెల్లించిన బిల్లులను సమీక్షించారు. గురువారం ఒంగోలులో పరిధిలో జరిగిన పనులను పరిశీలించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎస్ఈ వెంకటరమణారావు, ఈఈ జబ్బార్, డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, క్వాలిటీ కంట్రోల్ ఈఈ ప్రసాద్, డీఈ ఖబీర్ బాషా, ఏఈ వెంకటేశ్వర్లుతోపాటు జేఈలు కేశవరావు, లక్ష్మినారాయణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లలో జీతాలు బంద్!

ఎస్టేట్ ఆఫీసర్లకు, గార్డులకు రెండు నెలలుగా అందని వేతనాలు

గుంటూరు(విద్య): జిల్లాలోని రైతు బజార్లలో పనిచేసే ఎస్టేట్ ఆఫీసర్లకు, గార్డులకు రెండు నెలలుగా జీతాలు అందడం లేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా వారు ఆర్థిక ఇబ్బందులతో ఇక్కట్లు పడుతున్నారు. గుంటూరు నగరంతోపాటు తెనాలి, సత్తెనపల్లి, పొన్నూరు, మంగళగిరి తదితర ప్రాంతాల్లో రైతు బజార్లు పనిచేస్తున్నాయి. రైతులు తీసుకువచ్చే కూరగాలకు వినియోగదారులకు అనుకూలమైన రేట్లలో రైతులు విక్రయించేలా ఎస్టేట్ ఆఫీసర్స్ కృషిచేస్తారు. తెల్లావారుజామున 5గంటలకే రైతు బజార్లుకు వచ్చి ఆ రోజు రేట్లను బోర్డులపై డిస్‌ప్లే చేస్తారు. అదే విధంగా గార్డులు రెండు షిఫ్టుల్లో విధులు నిర్వర్తిస్తారు. ఇటువంటి కీలక స్థానాల్లో ఉన్న వారికి సకాలంలో జీతాలు చెల్లించకుండా జాప్యం చేయడం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు అందకపోవడంతో ఇంట్లో ఉన్న కొద్దిపాటి బంగారం తాకట్టు పెట్టి ఇంటి సరుకులు కొనాల్సిన దుస్థితి నెలకొందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. త్వరలో బక్రీద్, దసరా పండుగలు రానున్నాయని, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందంచి జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈమేరకు ఉన్నతాధికారులను సంఘం నాయకులు కలిసి వినతి పత్రాలు అందించేలా ప్రణాళికి సిద్ధం చేసుకుంటున్నారు.

రూ.4.58లక్షలు పలికిన వినాయక లడ్డు



నూజెండ్ల మండలంలో గత ఐదు రోజులుగా వినాయక ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. గురప్పనాయుడుపాలెంలోని మండపంలో ప్రత్యేక పూజలందుకున్న గణనాథుని లడ్డూకు బుధవారం వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన గన్నమనేని సుబ్బారావు రూ.4.58లక్షలకు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావును లడ్డూతో మేళతాళాల నడుమ గుర్రంపై ఊరేగించారు. (నూజెండ్ల)

చిత్ర సమాచారం



డొంకరోడ్డులో వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన అన్నప్రసాద వితరణను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, టీడీపీ తూర్పు ఇన్‌చార్జి గిరిధర్, చిట్టిబాబు తదితరులు ప్రారంభించారు.

గణేశ్ నిమజ్జనోత్సవాల కోలాహలం

● మేళతాళాలతో యువత ఆనందోత్సాహాలు

గుంటూరు: నగరంలో బుధవారం విఘ్నేశ్వరుడి నిమజ్జనోత్సవాల కోలాహలం నెలకొంది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గణనాథుల విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్ళాయి. అర్ధరాత్రి వరకు నగర పురవీధుల్లో నిమజ్జనత్సోవాల సందడి కనిపించింది. వినాయక చవితి పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుంచి నగరంలో గణపతి మహోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం గణనాథుల విగ్రహాలు నిమజ్జనానికి క్యూ కట్టాయి. పాతగుంటూరు, లాలాపేట, ఏటుకూరు రోడ్డు, లాలాపేట, శ్రీనివాసరావుపేట, ఏటీ అగ్రహారం, పట్టాభిపురం, శ్యామలానగర్, గుజ్జనగుండ్ల, ఎస్‌వీఎన్ కాలనీలతో పాటు పలు ప్రాంతాల నుంచి అత్యధికశాఖ గణనాథుల విగ్రహాలను నిమజ్జనాలకు తరలించారు. ముఖ్యంగా అమరావతి, తాడేపల్లి, వడ్లమూడి కాలువ వంటి ప్రాంతాలకు నిమజ్జనానికి తరలిస్తున్నారు.

నగర పురవీధుల్లో గణనాధుల నిమజ్జనోత్సవాలతో అర్ధరాత్రి వరకు సందడి నెలకొంది. మేళతాళాలతో కొందరు ఊరేగింపులు నిర్వహించగా యువత డీజే సౌండ్స్‌తో స్టెప్పులు వేసుకుంటూ నిమజ్జన్సోతవాలు నిర్వహించారు. నగరంలోని మరికొన్ని భారీ గణనాధులను తొమ్మిదో రోజున నిమజ్జనోత్సవ ఊరేగింపులు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

డీఎస్‌నగర్ వినాయకుడి లడ్డూ

రూ.52 వేలు

గుంటూరు (నల్లచెరువు): స్థానిక కోదండ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన చవితి పందిరిలోని వినాయకుడి చేతిలో ఉంచిన లడ్డూ వేలంలో రూ. 52 వేలు పలికింది. డీఎస్‌నగర్ ఏడో లైన్‌కు చెందిన గుంటుపల్లి వెంకటేశ్వర్లు ఈ మొత్తాన్ని చెల్లించి వేలంలో స్వామి వారి ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం కాకతీయ యూత్ ఆధ్వర్యంలో భాజా భజంత్రీల మధ్య ప్రసాదాన్ని గుంటుపల్లి దంపతులకు అందించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు చేరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 19 ఏళ్లగా ఇక్కడ చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏటా వేల మందికి అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 5 వేల మందికి అన్నదానం చేశామన్నారు. ఈ కార్యక్రమం తరువాత తీన్‌మార్ వాయిద్యాలు, మేళతాళాలు, బాణసంచా మోతల మధ్య స్వామి వారిని నిమజ్జనానికి తరలించారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

లాలాపేట: విద్యుత్‌లైన్ల ఏర్పాటులో భాగంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుంటూరు టౌన్-4 ఏడీఈ సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ కాలనీ, రాహుల్‌గాంధీ నగర్, రాఘవనగర్, ఇస్రాయిల్‌పేట, షాప్ ఎంప్లాయిస్ కాలనీ, వాసవీ కాంప్లెక్స్, రజకుల కాలనీ, ధనమ్మ హోటల్ ఏరియా, వెంకటరావుపేట, తారక రామనగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫల గణపతి అలంకరణ

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక ఆర్ అగ్రహారం కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద వాసవీ యూత్ ఆధ్వర్యంలో 19వ గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్వామికి పలు రకాల ఫలాలతో ఫలగణపతి అలంకారం నిర్వహించారు. నాగసాధువుల ఆధ్వర్యంలో శివునికి 50 రకాల వస్తువులతో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షుడు తూనుగుంట్ల నాగేశ్వరరావు, ఎక్కల వెంకట సుబ్బారావు, తొండెపు శ్రీనివాసరావు, కాజా శ్యామ్ సుందర్ తదితరులు పర్యవేక్షించారు.



నాగవల్లీ దళ అలంకరణలో గణేశుడు...

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక ఏలూరు బజారు శ్రీ వరసిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా బుధవారం స్వామికి విశేష పూజలు జరిగాయి. సాయంత్రం నాగవల్లీ దళాలతో విశేష అలంకారం నిర్వహించారు. కార్యక్రమాలను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అరవపల్లి వెంకట భాస్కరరావు, మాజేటి రమేష్, వరదా వెంకట ప్రసాద్, ఎంఎల్ఎన్ బాబు, దశరధరామయ్య తదితరులు పర్యవేక్షించారు.



బేస్‌బాల్ క్రీడాకారులు జాతీయ స్థాయికి చేరాలి: కన్నా

గుంటూరు (సంగడిగుంట): భవిష్యత్తులో జిల్లా నుంచి బేస్‌బాల్ క్రీడాకారులు జాతీయ స్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. ఇటీవల కడప జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో గుంటూరు జిల్లా బాలికల జట్టు మూడోస్థానంలో నిలిచింది. జట్టును కన్నా లక్ష్మీనారాయణ బుధవారం అభినందించారు. కార్యక్రమంలో జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్ తాళ్ళ వెంకటేష్ యాదవ్, కె.జయరావు తదితరులు పాల్గొన్నారు.

'ఆధ్యాత్మికతతోనే శాంతి'

లాలాపేట: ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి పెంపొందుతుందని పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రావూరు లక్ష్మీనారాయణశాస్త్రి అన్నారు. పాతగుంటూరు అంకమ్మతల్లి ఆలయం రోడ్డులో కె అంజిబాబు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో తొమ్మిదో గణపతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా బుధవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా



కాల్వలో సిల్ట్ తొలగించాలని ఆదేశిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, తదితరులు

లాలాపేట: మురికివాడల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎండీ ముస్తఫా తెలిపారు. రోజువారీ పర్యటనలో భాగంగా బుధవారం రామిరెడ్డితోటలో పర్యటించి ఆ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో శానిటేషన్ బాగాలేదని, తాగునీరు, విద్యుత్ పరమైన సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు పేర్కొన్నారు. కాలనీలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. పైపుల్లో కలుషిత నీరు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కల్వర్టుల నిర్మాణ పనులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. అలాగే వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముని, రవి, ఆనంద్, సుభాని, బాలస్వామి తదితరులున్నారు.

పత్తిలో పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు: ఏవో

ఆంధ్రజ్యోతి, గుంటూరు: పత్తిలో పురుగు నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని గుంటూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ధనలక్ష్మి సూచించారు. మండలంలోని మల్లవరంలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పొలాలను పరిశీలించి వివిధ రకాల పురుగులు ఆశించినట్లు గుర్తించారు. పురుగు నివారణకు సకాలంలో సస్య రక్షణ చర్యలు చేపట్టకపోతే పంట దెబ్బతింటుందన్నారు. మల్లవరం గ్రామంలో రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏవో ధనలక్ష్మి, తదితరులు

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ	- కార్యాలయం
పొన్నూరురోడ్డు	9490618805	- 2119346
లిబర్టీ ఏరియా	9440812284	- 2221810
బస్టాండ్‌ఏరియా	9440812285	- 2224414
నెహ్రూనగర్	9440812292	- 2221760

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసఫ్స్	: 2322700
పద్మావతి హాస్పిటల్	: 93941 10333

ఫైర్ స్టేషన్

● తూర్పు:
రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857
పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

తమ్ముళ్ల ఆందోళన

- యూజీడీ పైపులైన్ల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని టీడీపీ ఆరోపణ
- షాపూర్‌జీ సంస్థ కార్యాలయానికి తాళం, ఆపై గంటపాటు నిరసన
- నిబంధనల ప్రకారమే నిర్మిస్తున్నామన్న సంస్థ

ఆంధ్రజ్యోతి- గుంటూరు : నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణం అస్తవ్యస్తంగా జరుగుతోందని తెలుగు తమ్ముళ్లు బుధవారం ఆందోళనకు దిగారు. పైపులైన్లు నిర్మిస్తున్న షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ ప్రాంతీయ కార్యాలయానికి తాళం వేసి, నిరసనను వ్యక్తం చేశారు. సుమారు గంట పాటు ఈ ఆందోళన కొనసాగింది. సంస్థ సిబ్బందిని వెంటబెట్టుకొని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎస్‌వీఎన్ కాలనీ, విద్యానగర్, శ్యామలనగర్ తదితర ప్రాంతాల్లో లోపభూయిష్టంగా నిర్మిస్తున్న యూజీడీ పైపులైన్ల పనులను చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వెంటనే వాటిని సవరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నిబంధనల ప్రకారమే నిర్మిస్తున్నాం : కే శ్రీనివాసరెడ్డి, సీనియర్ మేనేజర్, షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ

నిబంధనల ప్రకారమే పైపులైన్లను నిర్మిస్తున్నాం. పైపులైన్ల కోసం తవ్విన గుంతలపై బ్లాక్‌టాప్, సీసీ చేసేందుకు ఒక సీజన్ సమయం ఇచ్చారు. మెగా ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభంలో సమస్యలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ప్రజలే సంతోషం వ్యక్తం చేస్తారు.

యూజీడీపై ఫిర్యాదులొస్తున్నాయ్ : కమిషనర్

గుంటూరు(కార్పొరేషన్): నగరంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యూజీడీ) పనుల వలన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అనేక ఫిర్యాదులు వస్తున్నాయని కమిషనర్ అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్, ఇంజనీర్స్, షాపూర్‌జీ పల్లోజి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. రోజుల తరబడి గుంతలు పూడ్చకపోవడం వల్ల నగరపాలక సంస్థపై దురభిప్రాయం కలుగుతుందన్నారు. పూడ్చే బాధ్యత గుత్తేదారుడు తీసుకోవాలన్నారు. జరుగుతున్న పనులు నాణ్యతకు లోబడి నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పీహెచ్ ఎస్ఈ శ్రీనివాసులు, ఎస్ఈ మరియన్న, కోటేశ్వరరావు, షాపూర్‌జీ పల్లోంజి ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



షాపూర్‌జీ పల్లోంజీ కార్యాలయానికి తాళం వేసి, ఆందోళన చేస్తున్న టీడీపీ నగర నాయకులు

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

చిత్తడిగా రోడ్డు.. జరజాగ్రత్త..!



శ్యామలా నగర్ 4వ లైన్‌లోని ఈ రోడ్డు వర్షానికి చిత్తడిగా మారింది. దీని గుండా రాకపోకలు సాగించే వాహనదారులు, కాలినడకన వెళ్తున్నవారు జారి పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా రోడ్డుపై మట్టిని తొలించాలని స్థానికులు కోరుతున్నారు.

(ఓ పాఠకుడు)

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు

గుంటూరు(విద్య): జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 63వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన చెస్ పోటీల్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ -17 బాలుర విభాగంలో వి.దినేష్ రెడ్డి, ఎన్. సాయిగోపాల్. అండర్ -14 విభాగంలో వి.హర్షవర్ధన్‌రెడ్డి త్వరలో విజయనగరం జిల్లాలో జరిగే పోటీలకు హాజరువుతున్నారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గుంటూరు(విద్య): నిండైన ఆరోగ్యానికి పరిశుభ్రతే విజయ రహస్యమని విజ్ఞాన్ వర్శిటీ ఈసీఈ విభాగ అధ్యాపక సమన్వకర్త ఎస్ సురేంద్ర పేర్కొన్నారు. బుధవారం చేబ్రోలు మండలంలోని వీరనాయునిపాలెంలో విజ్ఞాన్ వర్శిటీ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడారు. పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలన్నారు. వ్యర్థాలకు చెత్తబుట్టలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కృష్ణుడి మందిరాన్ని, పాఠశాలల ప్రాంగణాలను విద్యార్థులు శుభ్రం చేశారు. తొలుత వీరనాయునిపాలెంలోని రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగ సమన్వయకర్త డి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు శుభ్రం చేస్తున్న విద్యార్థులు

నేడు పీవీఆర్‌కే ప్రసాద్ సంతాపసభ

గుంటూరు: సీనియర్ ఐఏఎస్ అధికారి దివంగత పీవీఆర్‌కే ప్రసాద్ సంతాపసభ అరండల్‌పేటలోని రంగనాయకస్వామిగుడి మండపం ఆవరణలో గురువారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు హిందూ ధర్మరక్ష సమితి జిల్లా అధ్యక్షుడు దర్శనపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సభకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రమణ్యం, పాడిపరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జేఎస్‌వీ ప్రసాద్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజి, టీటీడీ జేఈవో కోలా భాస్కర్, బీజేపీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

నైపుణ్యాల అభివృద్ధికి చాప్టర్స్ దోహదం

గుంటూరు(విద్య): ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి చాప్టర్స్ దోహదం చేస్తాయని రాకీ టెక్నాలజీస్ సీటీవో అజయ్ దేశ్‌పాండే సూచించారు. బుధవారం చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మెషనరీ చాప్టర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం ఎదురయ్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించుకుని వాటిని అధిగమించే నేర్పును విద్యార్థులు పెంపొందించుకోవాలని అజయ్ దేశ్‌పాండే సూచించారు. ఇటువంటి చాప్టర్స్ వల్ల అనేక సాంకేతిక సమస్యలు పరిష్కరించవచ్చునని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కోట శ్రీనివాస్, సీఎస్ఈ హెచ్‌వోడీ డాక్టర్ ఎం శ్రీలత, పరిశోధనా విభాగం డైరెక్టర్స్ డాక్టర్ ఆలపాటి సుధాకర్, డాక్టర్ బి రవీంద్రబాబు, రిజిస్ట్రార్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చాప్టర్‌కు ఎంపికైన విద్యార్థులతో దేశ్‌పాండే తదితరులు

6న యర్రం సాంబిరెడ్డికి భారతజ్యోతి పురస్కారం



గుంటూరు (సాంస్కృతికం): బాలభారతి వ్యవస్థాపకులు యర్రం సాంబిరెడ్డిని భారతజ్యోతి పురస్కారంతో సత్కరించనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు చౌహాన్ తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు రెండున్నర దశాబ్దాల నుంచి గుంటూరు కేంద్రంగా సాంబిరెడ్డి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. దీనిని గుర్తించిన భారతజ్యోతి పురస్కార్ సంస్థ ఆయన్ను అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు చౌహాన్ ఢిల్లీ నుంచి తెలిపారు. సెప్టెంబరు 6న ఢిల్లీలో సాంబిరెడ్డికి ఈ అవార్డును అందజేసి సత్కరించనున్నారు.

రూ.5.25లక్షలు పలికిన గణపతి లడ్డు





విద్యానగర్‌లో గణపతి పూజల్లో పాల్గొన్న భక్తబృందం (అంతర చిత్రంలో విఘ్నేశ్వరుడు)

గుంటూరు : విద్యానగర్ ఎక్స్‌టెన్షన్‌లో ఏర్పాటు చేసిన గణపతికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో రూ.5.25లక్షలకు గణపతి లడ్డును డి. రాహుల్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో పూర్ణ, రామారావు, మురళి, అవినాష్, చతుర్వేద్, శ్రీనివాస్, వంశీ, మోహన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక ఎస్వీఎన్ కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం గణపతి లడ్డు వేలం నిర్వహించారు. వేలంలో మర్రెడ్డి బ్రహ్మారెడ్డి రూ.21,500కు లడ్డును కైవసం చేసుకున్నారు. సాయంత్రం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

అభివృద్ధికి నోచుకోని సీతమ్మకాలనీ



అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ కోసం తవ్వి వదిలేసిన రోడ్డు, కాల్వలో నిలిచిన మురుగు

గుంటూరు: హౌసింగ్‌బోర్డుకు ఆనుకొని ఉండే సీతమ్మకాలనీలో సమస్యలు తిష్ఠ వేశాయి. నగరానికి విసిరేసినట్లుండే ఈ కాలనీ దశాబ్దాలు గడుస్తోన్నా అభివృద్ధికి నోచుకోలేదు. కొన్ని వీధుల్లో సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికి మరికొన్ని మట్టిరోడ్లుగానే మిగిలిపోయాయి. అస్తవ్యస్త కాల్వల కారణంగా మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు మురుగు రోడ్లపైకి వస్తుంది. తాజాగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల నిమిత్తం ప్రధాన రహదారిని తవ్వేయటంతో కాలనీ వాసుల కష్టాలు మరింత పెరిగాయి. రహదారి అధ్వానంగా తయారైంది. రాకపోకలు సాగించే పరిస్థితి కూడా ఉండటం లేదు. ఇటీవల కురిసిన వర్షాలతో రొచ్చురొచ్చుగా మారింది. ద్విచక్రవాహనదారులు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలనీలో పక్కా కాల్వలు, రోడ్లు నిర్మించాలని, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

చుట్టుగుంట రైతు బజారులో ఆందోళన

● కాటాలు తొలగింపుపై రైతుల నిరసన ● ఎమ్మెల్యే జోక్యంతో సద్దుమణిగిన వివాదం



రైతులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఏటీ అగ్రహారం (గుంటూరు విద్య): ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చుట్టుగుంట మోడల్ రైతు బజారులో బుధవారం రైతులు ఆందోళనకు దిగారు. రైతు బజారు ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా షాపుల నిర్వహణపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతుల కాటాలు తొలగించటంపై 15 మంది రైతులు మూడు గంటల పాటు వ్యాపారాలు నిలిపివేసి నిరసన తెలిపారు. చుట్టగుంట రైతు బజారులో దాదాపు 30కిపైగా షాపులను రైతులకు కేటాయించారు. అయితే ఈ షాపుల్లో ముందు వైపు మాత్రమే వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయి. వెనుకవైపు షాపులు నిర్వహిస్తున్న వారికి కొద్ది నెలలుగా బేరాలు లేవు. ఈనేపథ్యంలో 15 రోజుల క్రితం రైతుబజారులో ముందువైపు ఉన్న స్థలంలో పట్టాలు కట్టుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు ఎస్టేట్ ఆఫీసర్ తెలియజేశారు. ఈ నేపథ్యంలో మార్కెటింగ్‌శాఖ ఏడీ బహిరంగ ప్రదేశంలో షాపులు నిర్వహణపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సాక్షత్తు సీఎం చంద్రబాబు ప్రారంభించిన మోడల్ రైతు బజారులో పట్టాలు కట్టుకుని వ్యాపారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు వారికి కేటాయించిన షాపుల్లోకి వెళ్ళాలని, లేకుంటే కాటాలు తొలగించాలని ఎస్టేట్ ఆఫీసర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈవో ఖాజా బుధవారం ఉదయం రైతులకు విషయం తెలిజేశారు. అయితే రైతులు పాత షాపుల్లోకి వెళ్ళడానికి నిరాకరించడంతో వారి వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ కాటాలు తొలగించి తన గదిలో పెట్టుకున్నారు. విషయాన్ని రైతులు స్థానిక టీడీపీ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, ఖాదర్ బాషాలకు తెలియజేశారు. దీంతో వారు రంగ ప్రవేశం చేసి ఉన్నతాధికారులతో మాట్లాడి తాత్కలికంగా ఇక్కడే షాపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. రైతుల వద్ద తీసుకున్న కాటాలు వారికి ఇప్పించి, సమస్యను ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డికి వివరించారు. దీనిపై ఎమ్మెల్యే మోదుగుల మార్కెటింగ్‌శాఖ అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. త్వరలో రైతుల సమస్యలు మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు వివరించి సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

పత్తిలో పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: పత్తిలో పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని గుంటూరు మండల వ్యవసాయ శాఖాధికారి ధనలక్ష్మి సూచించారు. మండలంలోని మల్లవరంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పొలాలను పరిశీలించి వివిధ రకాల పురుగులు ఆశించినట్లు గుర్తించారు. పురుగు నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే పంట దెబ్బతింటుందన్నారు. మల్లవరం గ్రామంలో రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఏఈవోవో హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
బ్రాడీపేట	9440812287	2221760
గుజ్జనగుండ్ల	9440812288	2231151
కృష్ణనగర్	9440812291	2256506
గోరంట్ల	9440812290	2331200
వికాస్‌నగర్	8330938792	2221151
నగరంపాలెం	9440812289	2235447
చుట్టుగుంట	7382623147	2254065
నల్లచెరువు	9440812283	2324708

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	92464 48899
లయన్స్ విజన్	98859 09188
సెయింట్ జోసఫ్స్	2322700
పద్మావతిహాస్పిటల్	93941 10333

రైల్వే సమాచారం

- ఎంక్వైరీ : 139
- టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

ఫైర్ స్టేషన్

- పశ్చిమ: వినయ్‌కుమార్(ఎస్‌ఐ) - 9963731643
- తూర్పు: రామకృష్ణ (ఎస్‌ఐ) - 9963731857

తమ్ముళ్ల ఆందోళన

- యూజీడీ పైపులైన్ల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని టీడీపీ ఆరోపణ
- షాపూర్‌జీ సంస్థ కార్యాలయానికి తాళం, ఆపై గంటపాటు నిరసన
- నిబంధనల ప్రకారమే నిర్మిస్తున్నామన్న సంస్థ

ఆంధ్రజ్యోతి- గుంటూరు : నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణం అస్తవ్యస్తంగా జరుగుతోందని తెలుగు తమ్ముళ్లు బుధవారం ఆందోళనకు దిగారు. పైపులైన్లు నిర్మిస్తున్న షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ ప్రాంతీయ కార్యాలయానికి తాళం వేసి, నిరసనను వ్యక్తం చేశారు. సుమారు గంట పాటు ఈ ఆందోళన కొనసాగింది. సంస్థ సిబ్బందిని వెంటబెట్టుకొని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎస్‌వీఎన్ కాలనీ, విద్యానగర్, శ్యామలనగర్ తదితర ప్రాంతాల్లో లోపభూయిష్టంగా నిర్మిస్తున్న యూజీడీ పైపులైన్ల పనులను చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వెంటనే వాటిని సవరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నిబంధనల ప్రకారమే నిర్మిస్తున్నాం : కే శ్రీనివాసరెడ్డి, సీనియర్ మేనేజర్, షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ

నిబంధనల ప్రకారమే పైపులైన్లను నిర్మిస్తున్నాం. పైపులైన్ల కోసం తవ్విన గుంతలపై బ్లాక్‌టాప్, సీసీ చేసేందుకు ఒక సీజన్ సమయం ఇచ్చారు. మెగా ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభంలో సమస్యలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ప్రజలే సంతోషం వ్యక్తం చేస్తారు.

యూజీడీపై ఫిర్యాదులొస్తున్నాయ్ : కమిషనర్

గుంటూరు(కార్పొరేషన్): నగరంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యూజీడీ) పనుల వలన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అనేక ఫిర్యాదులు వస్తున్నాయని కమిషనర్ అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్, ఇంజనీర్స్, షాపూర్‌జీ పల్లోజి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. రోజుల తరబడి గుంతలు పూడ్చకపోవడం వల్ల నగర పాలక సంస్థపై దురభిప్రాయం కలుగుతుందన్నారు. పూడ్చే బాధ్యత గుత్తేదారుడు తీసుకోవాలన్నారు. జరుగుతున్న పనులు నాణ్యతకు లోబడి నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పీహెచ్ ఎస్ఈ శ్రీనివాసులు, ఎస్ఈ మరియన్న, కోటేశ్వరరావు, షాపూర్‌జీ పల్లోంజి ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



షాపూర్‌జీ పల్లోంజీ కార్యాలయానికి తాళం వేసి, ఆందోళన చేస్తున్న టీడీపీ నగర నాయకులు

క్లిక్.. పోస్ట్
Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

చిత్తడిగా రోడ్డు.. జరజాగ్రత్త..!



శ్యామలా నగర్ 4వ లైన్‌లోని ఈ రోడ్డు వర్షానికి చిత్తడిగా మారింది. దీని గుండా రాకపోకలు సాగించే వాహనదారులు, కాలినడకన వెళ్తున్నవారు జారి పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా రోడ్డుపై మట్టిని తోలించాలని స్థానికులు కోరుతున్నారు.
(ఓ పాఠకుడు)

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు

గుంటూరు(విద్య): జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 63వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన చెస్ పోటీల్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ -17 బాలుర విభాగంలో వి.దినేష్ రెడ్డి, ఎన్. సాయిగోపాల్. అండర్ -14 విభాగంలో వి.హర్షవర్దన్‌రెడ్డి త్వరలో విజయనగరం జిల్లాలో జరిగే పోటీలకు హాజరువుతున్నారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గుంటూరు(విద్య): నిండైన ఆరోగ్యానికి పరిశుభ్రతే విజయ రహస్యమని విజ్ఞాన్ వర్శిటీ ఈసీఈ విభాగ అధ్యాపక సమన్వకర్త ఎస్ సురేంద్ర పేర్కొన్నారు. బుధవారం చేబ్రోలు మండలంలోని వీరనాయుని పాలెంలో విజ్ఞాన్ వర్శిటీ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడారు. పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలన్నారు. వ్యర్థాలకు చెత్తబుట్టలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కృష్ణుడి మందిరాన్ని, పాఠశాలల ప్రాంగణాలను విద్యార్థులు శుభ్రం చేశారు. తొలుత వీరనాయునిపాలెంలోని రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగ సమన్వయకర్త డి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు శుభ్రం చేస్తున్న విద్యార్థులు

దోమలపై ప్రజలకు అవగాహన కల్పించాలి


బావులలో గంబూషియా చేపలను వేస్తున్న కమిషనర్ అనురాధ

190 మురికివాడల్లో 34 బృందాలతో మురికివాడల్లో ప్రచారం
కమిషనర్ చల్లా అనురాధ

గుంటూరు(కార్పొరేషన్): దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుని వాటిని నివారిస్తామని కమిషనర్ అనురాధ తెలిపారు. దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం ఏటీ అగ్రహారం, సంజీవయ్యనగర్‌లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమల నివారణకు మూడు అంచలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోమలు వృద్ధి చెందకుండా నగరపాలక సంస్థ అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. 190 మురికివాడల్లో 34 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు బృందాలు వారికి కేటాయించిన వార్డుల్లో రోజుకు 50 ఇళ్లలో డోర్ టు డోర్ తిరిగి గోడ ప్రతుల ద్వారా పాంప్లెట్ల ద్వారా ప్రజలకు అవగాహన కలిగిస్తారని తెలిపారు. ఖాళీ స్థలాల్లో ఎక్కువగా దోమలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

పారిశుధ్య పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్చరించారు. బుధవారం నగర పర్యటనలో భాగంగా డొంకరోడ్డు ఠాగూర్ బొమ్మ వద్ద పారిశుధ్య కార్మికులు పనుల చేయకుండా గుంపులుగా నిలబడి మాట్లాడుకోవడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మచ్చర్ అనంతరం పారిశుద్ధ్య కార్మికులు నేరుగా పనులకు వెళ్లడం లేదని, రోడ్లపక్కన గుంపులుగా కూడి మాట్లాడుకుంటున్న విషయమై నిలదీశారు. వారు సక్రమంగా పని చేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. రోడ్డుపై గుంటలు ఏర్పడి మురుగు నిలిచి ఉండడం గమనించి ఆప్రాంతంలో ప్యాచ్‌వర్క్ చేయించాలన్నారు. కార్యక్రమంలో డీఈ రమేష్‌బాబు, అధికారులు పాల్గొన్నారు.

ఇక్కడ అదృశ్యం... కలకత్తాలో ప్రత్యక్షం

గుంటూరు: వినాయకుని బొమ్మలు, దీపావళి టపాసులు చూసి వస్తామని చెప్పి వెళ్ళి అదృశ్యమైన ఇరువురు చిన్నారులు కలకత్తాలో ప్రత్యక్షం అయ్యారు. బుధవారం అర్బన్ ఎస్పీ విజయరావు వారిని తల్లిదండ్రులకు అప్పగించారు. అర్బన్ ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కళ్ళం హరినాథ్ స్పిన్నింగ్ మిల్లులో పని చేసే శ్రీకాకుళం జిల్లాకు చెందిన వాలిపల్లి సుజాత, మూకలింగం దంపతులకు విజయకుమార్(13) అనే కుమారుడు ఉన్నాడు. ఇదిలా ఉంటే నేపాల్ నుంచి వలస వచ్చి చౌడవరంలో ఉంటూ పనులు చేసుకుంటున్న రాంబహదూర్ బిస్వజిత్ (13) అనే కుమారుడు ఉన్నారు. వీరు కలిసి చదువుకున్నారు. ఈ నెల 25న వినాయకచవితి పండుగ సందర్భంగా బొమ్మలు చూసి వస్తామని ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాలేదు. దీంతో తల్లిదండ్రులు నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరిలో బిస్వజిత్ వద్ద ఫోన్ ఉండగా విజయ్‌కుమార్ వద్ద రూ.1500 ఉన్నట్లు తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. సౌత్ డీఎస్పీ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ కె.శ్రీనివాసరావు ఈ కేసు విచారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఐటీ కోర్ బాలాజీ సహకారంతో హెడ్ కానిస్టేబుల్ విజయ్‌బాబు, కానిస్టేబుల్ షరీఫ్‌లు వీరు కలకత్తాలో ఉన్నట్లు గుర్తించారు. గతంలో గుంటూరులో వీరితో కలిసి చదువుకున్న గౌతమ్ కలకత్తాలో ఉండడంతో అక్కడకు వెళ్ళినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం రావడంతో గుంటూరులో ఉన్న గౌతమ్ తండ్రి సుధీర్‌ను వెంటపెట్టుకుని కలకత్తా వెళ్ళారు. కలకత్తాలో ఉన్న గౌతమ్ తల్లిని వెంటపెట్టుకుని భవానీపూర్‌లో ఉన్న గౌతమ్‌వద్దకు వెళ్ళి వీరిరువురిని అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా ఆప్షన్స్ అధినేత రామకృష్ణ జన్మదినం



గుంటూరు: ఆప్షన్స్ అధినేత మేడేపల్లి రామకృష్ణ జన్మదిన వేడుకలు అమరావతి రోడ్డులోని షోరూమ్‌లో బుధవారం ఘనంగా జరిగాయి. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ నజీర్ మాట్లాడుతూ అధినేత మేడేపల్లి రామకృష్ణ తమకు స్ఫూర్తిప్రదాత అని తెలిపారు. తెలంగాణ, నవ్యాంధ్రలో గణనీయమైన వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనకు చాలా ఎరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఆప్షన్స్ ప్రస్తుత మొబైల్ రంగంలో లిటిల్ ప్లానెట్ పేరుతో ఎంతో వృద్ధి సాధించదన్నారు. మార్కెట్‌లో అధునాతన వినూత్నమైన ఫీచర్స్‌తో లభ్యమౌతోన్న బ్రాండ్‌లతో పోటీపడుతూ ఎన్నో రకాలు మొబైల్స్ మన ఆప్షన్స్ షోరూమ్‌లో లభ్యమౌతాయన్నారు. మేడేపల్లి రామకృష్ణ మాట్లాడుతూ సిబ్బంది నిరంతర శ్రమవల్ల సంస్థ అభివృద్ధి సాధ్యమైందన్నారు.

నగరంలో నేడు

- ● ఉదయం 10 గంటల నుంచి నాజ్ సెంటర్‌లోని గుంట గ్రౌండ్‌లో చేనేత హస్త కళల ప్రదర్శన
- ● ఉదయం 10.30 గంటలకు ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శివాజి వివిధ సంస్థలు, అధికారులతో సమీక్ష
- ● ఉదయం 11 గంటలకు గుంటూరు మండల కార్యాలయం కృషి భవన్‌లో ఆత్మ జిల్లా సలహా కమిటీ సమావేశం
- ● మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా పరిషత్ అతిథి గృహంలో నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శివాజి సమీక్ష
- ● మధ్యాహ్నం 3.30 గంటలకు గుంటూరు మండల కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య): రాష్ట్రస్థాయిలో విజయవాడలో జరిగిన అబాకస్ పోటీల్లో జిల్లా విద్యార్థులు బహుమతులు సాధించారని యూనిమస్ అబాకస్ డైరెక్టర్ నాగళ్ళ సురేష్ తెలిపారు. గార్డెన్స్‌లో బుధవారం జరిగిన అభినంధన సభలో ఆయన మాట్లాడారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు రమ్యకుమారి, రామకోటేశ్వరరావు, శ్రీకాంత్ అభినందించారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

గుంటూరు: పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జేకేసీ కళాశాల దగ్గర ఆంధ్రాబ్యాంక్ ఏటీఎంలో చోరీకి యత్నం జరిగింది. ఈ ఘటనపై బుధవారం మేనేజర్ అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

దాడి చేసిన వారిపై చర్యలకు డీజీపీ ఆదేశం

ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామన్లపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డీజీపీ సాంబశివరావు బుధవారం అర్బన్ ఎస్పీని ఆదేశించారు. బుధవారం డొంకరోడ్డులో జరిగిన కార్యక్రమానికి మంత్రి అఖిలప్రియ, ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. వార్తలు కవర్ చేయడానికి వెళ్లిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనితో టిడిపి కార్యకర్తలు నలుగురు కెమెరామన్లపై దాడి చేశారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. వీరిలో పలు కేసుల్లో నిందితులు, రౌడీషీటర్లు ఉన్నారన్నారు. స్పందించిన డీజీపీ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఆదేశించారు.

జడ్పీలో వైభవంగా వినాయక పూజలు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: జడ్పీ కార్యాలయ ఆవరణలో మూడో గణేష్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. విగ్రహాన్ని బుధవారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జానీమూన్ ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డును సీఈవో సోమేపల్లి వెంకటసుబ్బయ్య వేలంలో రూ.11,116లకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్, కూచిపూడి మోహనరావు, వడ్లమూడి చంద్రశేఖర్, గొట్టిపాటి శ్రీనివాసరావు, పాల్ పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ జానీమూన్

సాంకేతిక విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

గుంటూరు(విద్య): సాంకేతిక విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకుంటే మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని యంగ్ ఇండియా కంపెనీ ట్రైనర్ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. బుధవారం చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ట్రైనర్స్ ఇచ్చే సూచనలు సలహాలు పాటిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని చెప్పారు. నైపుణ్యాలను నిత్యం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు, కార్యదర్శి రావెళ్ళ వెంకటకృష్ణయ్య, డైరెక్టర్స్ నిమ్మగడ్డ వెంకటరావు, గొట్టిపాటి బాలమస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీరామచంద్రమూర్తి

చంద్రబాబు హుందాతనమే నంద్యాల గెలుపునకు కారణం

గుంటూరు: చంద్రబాబు హుందాతనం వల్లే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజ యం సాధించిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాస్టారు తెలిపారు. బుధవారం ఆయన నెహ్రూనగర్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్, ఆయన పార్టీ నాయకులు నంద్యాలలో ఉపయోగించిన భాష, వారి వ్యవహార శైలిని ప్రజలు ఛీదరించుకొన్నారని చెప్పారు. నాయకుడిగా ఎదగాలంటే మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకో వాలని సూచించారు. 2019లో పార్టీ గెలుపునకు ఇప్పటి నుంచే కార్యకర్త కంకణం కట్టుకోవాలన్నారు.

పేదలకు అండగా టీడీపీ : రాయపాటి రంగారావు

టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు తనయుడు రాయపాటి రంగారావు తెలిపారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన షేక్ నాగూర్‌వలి గత నెలలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకు తీవ్రగాయాలై వైద్య ఖర్చుభరించేందుకు సాయం చేయాలని ఎంపీ రాయపాటిని కోరారు. దీనిపై ఎంపీ రాయపాటి సిఫార్సు లేఖతో సిఎం సహాయనిధిని కోరగా రూ. 44వేలు మంజూరయ్యాయి. చెక్కును నాగూర్‌వలికి బుధవారం అందజేశారు.

రేపటి నుంచి 'ఇంటింటికీ టీడీపీ'

పిడుగురాళ్ల: టీడీపీ అధినేత చంద్రబాబు పల్నాడులోని పొందుగుల నుంచి 2013 సెప్టెంబర్ ఒకటిన ఆత్మగౌరవయాత్ర ఆరంభించారు. ఇప్పుడు అదే రోజు అదే ప్రాంతం నుంచి టీడీపీ ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి సిద్ధమైంది. సుమారు పది వేల మందితో దాచేపల్లిలో ఇంటింటికీ టీడీపీ ప్రారంభ సభకు సన్నాహాలు మొదలయ్యాయి. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నేతృత్వంలో జరుగుతున్న ఈ భారీ ప్రారంభ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శిద్ధా రాఘవరావు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప, జవహర్ పాల్గొననున్నారు. వారితోపాటు టీడీపీ ఎంపీ గరికపాటి రామ్మోహన్‌రావు, ఎమ్మెల్యేలు బోండా ఉమ, జలీల్‌ఖాన్, సండ్ర వెంకటవీరయ్య, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య హాజరుకానున్నారు.

స్పెయిన్‌లో జరిగిన అంతర్జాతీయస్థాయి చెస్ పోటీల్లో ఇంటర్‌నేషనల్ మాస్టర్ టైటిల్‌ను సాధించిన పొన్నూరుకు చెందిన ధూళిపాళ్ళ బాల చంద్రప్రసాద్ స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా గుంటూరులో బుధవారం పలువురు అభినందించారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి చల్లా రవింద్రరాజు ఘనంగా సన్మానించారు.
- గుంటూరు(క్రీడలు)

